RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 117 పేజీలు: 08 శనివారం11అక్టోబర్2025



## అంజన్ యాదవ్ తో చర్చలు

ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక టికెట్ ఇవ్వకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ చివరికి పార్టీ నిర్ణయానికి తలొగ్గారు.కాంగ్రెస్ టికెట్ లభించకపోవడంతో అలిగిన అంజన్‌ను ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి కలిసి బుజ్జగించారు.మీనాక్షి నటరాజన్ మీడయాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. అంజన్ కుమార్‌కి త్వరలో సముచిత స్థానం దక్కుతుందని స్పష్టం చేశారు. నాయకులంతా సమన్వయంతో పనిచేయాలని, పార్టీకి ఏది మంచిదో ఆ నిర్ణయమే తీసుకుంటారని అన్నారు. కాంగ్రెస్‌లో సమిష్టి నిర్ణయాలుంటాయని నటరాజన్ తెలిపారు.

# ఆర్జేడీని గెలిపిస్తే ఇంటికో ఉద్యోగం..

ప్రజా గొంతుక డెస్క్ యువ ఓటర్లను ఆకర్షించేందుకు ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ కీలకమైన ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కోటికిపైగా ఉన్న యువత ఆకాంక్షలకు అనుగుణంగా ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు.ఇంటికో ఉద్యోగం ఇచ్చేందుకు అనువుగా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 20 రోజుల్లోపు ప్రత్యేక చట్టం తెస్తామని, 20 నెలల్లో ఈ పథకాన్ని పూర్తిగా అమలు చేస్తామని తేజస్వి ప్రతిజ్ఞ చేశారు.





## నవీన్ యాదవ్ కు సుమన్ మద్దతు

ప్రజా గొంతుక డెస్క్ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ.. తమ అభ్యర్థిగా నవీన్ యాదవ్ ను ప్రకటించింది. ఈ మేరకు నవీన్ యాదవ్.. ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను అధికారికంగా ఉప ఎన్నికల అభ్యర్థిగా ప్రకటించడంతో.. ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు మద్దతు తెలుపుతున్నారు.ఇందులో భాగంగానే టాలీవుడ్ సీనియర్ హీరోల్లో ఒకరైన సుమన్.. నవీన్ యాదవ్ కి తన మద్దతు ప్రకటించారు.

# 2047 నాటికి నంబర్ వన్‌గా ఆంధ్రప్రదేశ్

ప్రజా గొంతుక డెస్క్ గూగుల్ ఏఐ డేటా సెంటర్ రాబోతుందని సీఎం చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్న ఆయన విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టులను ప్రారంభించారు.రామాయపట్నంలో త్వరలో బీపీసీఎల్ పెట్టుబడులు పెడుతోంది. ప్రపంచాన్ని శాసించే శక్తి మన పిల్లలకు ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రస్థానంలో నిలుస్తుందని అప్పటికి దేశంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా అవతరిస్తుందని చంద్రబాబు తెలిపారు. వైజాగ్‌కు రైల్వే జోన్, ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు చంద్రబాబు ప్రకటించారు.



## ప్రైవేట్ బీమాను ఎందుకు తీసుకొస్తున్నారో



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం భారీ కుట్రకు పాల్పడుతోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ప్రైవేట్ ఆరోగ్య బీమాను ప్రవేశపెట్టడం వెనుక పేదలకు సంజీవనిలాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా చంపేసే దురుద్దేశం దాగి ఉందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# అభివృద్ధికి ఏడాదికి రూ.10 వేల కోట్లు...:



ప్రజా గొంతుక డెస్క్ మహానగర సమగ్ర అభివృద్ధికి ప్రతి ఏడాది బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లు కేటాయిస్తున్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.హైదరాబాద్ హైటెక్స్‌లో 15వ నరెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షోను డిప్యూటీ సీఎం భట్టి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... హైదరాబాద్ మహానగర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రతి సంవత్సరం పట్టణ అభివృద్ధి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం11అక్టోబర్2025

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 10:మెదక్ జిల్లా.శివంపేట మండలం, గుండ్లపల్లి గ్రామ పరిధి అయినా మధిర నర్సాపురంలో రాగుల భవాని చనిపోవడం జరిగింది. గ్రామస్తుల ధర విషయం తెలుసుకున్న అని ముదిరాజ్ నాయకులు ఎల్కంటి వినోద్ ముదిరాజ్ తన స్వంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందినకుటుంబానికి ఆర్థిక సాయం.



అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 10 :మెదక్ జిల్లా.శివంపేట మండలం,పోతుల బొగుడ గ్రామంలో పోసాని మైసయ్య మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు గ్రామస్తుల ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పత్రాల పెంటా గౌడ్,పత్రాల ప్రశాంత్ గౌడ్,పత్రాల శ్రీకాంత్ గౌడ్, పత్రాల స్వామి గౌడ్,పందుల వెంకటేష్,చాకలి రవి,పందుల వెంకటేష్,పోసాని శ్రీకాంత్,మెట్టు బాబు,మంద మైసయ్య,మంద నర్సింలు,దాసరం కిష్టయ్య,మెట్టు బాలేషా,కూచం లక్ష్మణ్,గడ్డం రవి,చింతకింది పోచయ్య,చాపల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ వాసుల నీటి కష్టాలను తీర్చిన పబ్బ మహేష్ గుప్తా.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 10 :మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేట గ్రామంలోని పదో వార్డులో మాజీ వార్డు మెంబర్ పంబల సంతోష్ సుమారు గత పది పదిహేను రోజుల నుండి సుమారు గత పది 15 రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు సప్లై నిలిచిపోవడం వల్ల మంచినీటి సమస్య ఉందని, తద్వారా జట్ పంపు రిపేర్ రావడం వల్ల ఇబ్బందులు అవుతున్నాయని తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ మరియు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లగా వెంబడి స్పందించి పదో వార్డులో నూతన జట్పంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాలు శ్రీనివాస్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య మాజీ వార్డ్ మెంబర్ పంబల సంతోష్, సింహం, లక్ష్మీనారాయణ, దొడ్లే అశోక్, ఖదీర్, కాముని నాగేష్, దొడ్ల అశోక్, దేవన బోయిన వెంకటేష్, భూమేష్, సోమసాని ఆంజనేయులు, జోగని లక్ష్మణ్, సత్యా గౌడ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు

## మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు అక్టోబర్ 10" ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని" పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు ప్రిన్సిపాల్ డా.ఎం.రవీంద్రారెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా కాపాడుకుంటూ భావోద్వేగాల నియంత్రణ కలిగి ఉండాలని ఇతరులతో కలవలేకపోవటం నిరాశ వంటి సమస్యలు ఉన్నప్పుడు దిగులు చెందకుండా కుటుంబ సభ్యులకు చెప్పి ఆ సమస్యల నుండి బయట పడాలని సోషల్ మీడియాను తగినంతగా ఉపయోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎస్. ఇందిర పి శ్రీనివాస్ వి. నాగరాజు కె.రామకృష్ణ పి లక్ష్మీనారాయణ ఎం. హారిక పి.మాధురి ఎస్.జ్యోతి కె వెంకటేష్ ఎస్ కె ఇమ్రాన్ మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## నాణ్యతలేని మాంసం విక్రయదారులపై కఠిన

# చర్యలుతీసుకోవాలిసిపిఎండిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలోని మార్కెట్లో చనిపోయిన గొర్రెలు, మేకల మాంసాన్ని విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్న వ్యాపారులపై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు.నాయకులు మాట్లాడుతూ "అచ్చంపేట మార్కెట్లో చనిపోయిన గొర్రెలు, మేకలను, ఇంకా వాటి పిల్లల మాంసాన్ని విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాలతో ఆటలు ఆడుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని తెలిపారు.అలాగే వారు పేర్కొంటూ "కిలో మాంసం రూ.900 నుంచి రూ.1000 వరకు అమ్ముతూనే నాణ్యతలేని మాంసాన్ని విక్రయించడం వల్ల వినియోగదారుల్లో అసహనం పెరుగుతోంది. మార్కెట్లలో తరచుగా గొడవలు జరుగుతున్నా అధికారులు పర్యవేక్షణ చేయడం లేదు. శానిటేషన్ ఇన్స్పెక్టర్, ఫుడ్ ఇన్స్పెక్టర్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి" అని డిమాండ్ చేశారు.ఇలాంటి పరిస్థితులు కొనసాగితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శంకర్ నాయక్, రాములు, సయ్యద్, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# పారుపల్లి విమల కి నివాళు లర్పించిన మల్లు నందిని విక్రమార్క

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ మాతృమూర్తి పారుపల్లి విమల ఇటీవలే దివంగతులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పారుపల్లి విజయ్ నివాస గృహానికి వెళ్లి పారుపల్లి విమల చిత్రపటానికి నివాళులు అర్పించారు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొని నివాళులర్పించారు.




# రాష్ట్రంలో ఆర్టీసీ ఛార్జిలను పెంచడం ప్రజలను మోసం చేయడమే

–సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్రం లో పెంచిన ఆర్.టి.సి ఛార్జిలను తగ్గించాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వం కొంతమంది పెట్టుబడిదారులకు కోట్లాది రూపాయలు ఇస్తూ, కోట్లాది మంది ప్రజలకు ఉపయోగపడే ఆర్.టి.సి ఛార్జిలను పెంచడం అంటే ప్రభుత్వాలు ఉన్నవాళ్లకు ప్రజల నుండి వసులు చేసి పెట్టుబడిదారులకు పంచడానికే ఉన్నాయని ఇది తెలుసుకోలేని ప్రజలు బూర్జువా పార్టీలకు ఓట్లు వెయడం ద్వారా ఇలాంటి కష్టాలు వస్తాయని ప్రజలు వాటిని గ్రహించేంత వరకు కమ్యూనిస్టులుగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి పేద ప్రజల పై భారం పడకుండా నిర్ణయాలు తీసుకోవాలని వెంటనే పెంచిన ఛార్జిలను తగ్గించి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి, వెంకటేష్, ఇమామ్, చంద్రయ్య, శ్రీనివాస్ చారీ, రాజు, సామెల్, యాదగిరి, నర్సింహ,చంద్రకాంత్, గురవప్ప, ఆశప్ప, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలి

– ఎంఈఓ కు వినతిపత్రం అందజేసిన నేతువానిపల్లి గ్రామ యువకులు..ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)మల్దకల్ మండలంలోని నేతువానిపల్లి గ్రామంలో ఉపాధ్యాయులు లేక విద్యావ్యవస్థ కుంటు పడిందని వెంటనే విద్యా వాలంటీర్ల నియమించాలని గ్రామ యువకులు మల్దకల్ మండల విద్యాధికారి సురేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో 100 మంది విద్యార్థులకు కేవలం ఒకే ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని, దీని ద్వారా విద్యా వ్యవస్థ కుంటుపడిందని తెలిపారు. విద్యా బోధన మెరుగు కోసం వెంటనే ముగ్గురు ఉపాధ్యాయులను నియమించి గ్రామ విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు నాగేంద్ర,తిమ్మప్ప,ఈరన్న,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పట్ల సామాజిక ఆలోచన ఉన్నా... చట్ట పరిధిని విస్మరించడం దురదృష్టకరం:

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే సామాజిక బాధ్యత ప్రభుత్వం గుర్తించినప్పటికీ, అందుకు చట్ట భద్రత చర్యలు లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తేవడం దురదృష్టకరమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు – కలవేన శంకర్ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల సామాజికంగా ఆలోచన చేసిన మాట వాస్తవం అయినప్పటికీ, చట్ట పరిధిలో ఆలోచించకపోవడం శోచనీయమని ఆయన విమర్శించారు. ప్రభుత్వం రాజ్యాంగం నిర్దేశించిన పరిమితులను పట్టించుకోకుండా, ప్రజల న్యాయ హక్కులను తుంగలో తొక్కుతోందని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకోవడం ప్రజాస్వామ్యంపై



దాడి అని, బీసీల హక్కులపై దౌర్జన్యమని ఆయన వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించకుండా, కొత్త రిజర్వేషన్లు అమలు చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య పునాదులకు అద్దం పట్టిందని, ప్రభుత్వ నిర్ణయాలు చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. రాజ్యాంగ పరమైన సవరణలు చేపట్టి బీసీలకు చట్టబద్ధ రక్షణ కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని తెలిపారు. రాజకీయ లాభాల కోసం బీసీలను మోసం చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరించడం ఈ గందరగోళానికి కారణమైందని ఎద్దేవా చేశారు. సామాజికంగా, రాజకీయంగా బీసీలను అణగదొక్కే విధానాన్ని కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. బీసీల హక్కుల సాధన కోసం సిపిఐ ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిరామడుగు లక్ష్మణ్, మేకల దాసు,కలిందర్,వెంకట స్వామి,చంద్రశేఖర్, చిప్ప నర్సయ్య,కారుకూరి నగేష్,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే వ్యతిరేకిస్తూ

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తా రోకో

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం. బీసీ సమాజ్, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రాస్తరోకోను నిర్వహించినారు ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ , బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నా కూడా బీసీలకు రావాల్సిన హక్కులు రాకుండా పోవడం వల్ల బీసీలు వెనుకపాడుకు గురవుతున్నారని , ఈ రాష్ట్రము లో అనేక రకమైన బీసీ ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని బీసీ ప్రజలందరికీ హామీ ఇచ్చి ఆ మేరకు ఈ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవోను తీసుకొని రావడం జరిగింది. ఆ మేరకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ముందు పోతున్న తరుణంలో అగ్రవర్ణా లైలా రెడ్డిలు ఈ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లడం జరిగింది. నిన్న హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ను ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఆపడం జరిగింది. ఈ తీర్పు బీసీ మెజార్టీ ప్రజల మనోభాలకు వ్యతిరేకంగా ఉంది అని అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఇప్పటికైనా మెజారిటీ ప్రజలైన బీసీలకు అనుకూలంగా వ్యవహరించి బీసీలకు దక్కాల్సిన విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి ముందుకు రావాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ , టిఆర్ఎస్ బిజెపిలో ఉన్న బీసీ నాయకులందరూ ఏకతాటిపై వచ్చి బీసీ ప్రజలకు రావాల్సిన రిజర్వేషన్లు సాధించడంలో ముందు బాగానే ఉండాలని, లేనిపక్షంలో బీసీ ప్రజల ముందు మిమ్ములను దోషులుగా నిలబెడతామని హెచ్చరించడం జరిగింది. ఇప్పటికైనా హైకోర్టు కు అన్ని రాజకీయ పార్టీలను బీసీ రిజర్వేషన్ల పైన తమ అభిప్రాయాలు చెప్పాలని డిమాండ్ చేసినారు రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని బీసీ సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని బీసీల రిజర్వేషన్ల ను 9 షెడ్యూల్లో పెట్టడం కోసం కేంద్రం పైన ఒత్తిడి తీసుకొని రావాల్సిందిగా సూచించినారు కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీల ప్రజల మనోభాలతో చెలగాటం ఆడితే రాబోవు కాలంలో రాష్ట్రాన్ని స్తంభింప చేయడం జరుగుతుందని, అగ్రవర్ణాలు కూడా బీసీలకు రావాల్సిన హక్కులకు అడ్డుపడితే తెలంగాణలో అగ్రవర్ణ ఎమ్మెల్యేలు ఎంపీలకు ఓట్లతో బుద్ధి చెప్తామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కర్నే శ్రీధర్, ఏదునూరి రమేష్, విద్యార్థి ఉద్యమ నాయకుడు చేరాల వంశీ, బొలిశెట్టి లక్ష్మణ్, గరిగే చేరాలు, వైద్య భాస్కర్, వైద్య రవి, కట్కోజుల రమణాచారి, వి కంటి రవీందర్, నరసింహ చారి, రాళ్ల బండి రాజన్న, తదితరులు పాల్గొన్నారు






## తెలంగాణ బీసీల పట్ల ప్రేమలేని బిజెపి కేంద్ర ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్ ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిన ఆమోదించని కేంద్ర ప్రభుత్వంరాష్ట్ర గవర్నర్ చేత కూడా ఆమోదం పొందకుండా అడ్డుకున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి లేదా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి 42% రిజర్వేషన్లు ప్రకటించ చేయాలిఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇవ్వడానికి సిద్ధంగా కాకపోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా రాష్ట్ర బిజెపి నాయకత్వం రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర బిజెపి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఒప్పించాలని లేకపోతే ఈ రాష్ట్ర బీసీల అందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని లేకుండా చేస్తే తప్ప 42 శాతం రిజర్వేషన్లు బీసీలు సాధించుకునే పరిస్థితి లేదనేది అర్థమైందికచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే దిశగా బీసీలు రోడ్ల మీదకు వచ్చి పోరాటం చేయాల్సిన పరిస్థితిని కేంద్ర బిజెపి ప్రభుత్వం కల్పించింది కాబట్టి పోరాటం ద్వారా బీసీ రిజర్వేషన్లు సాధించుకోవాలి రెండవది కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ద్వారా న్యాయపరమైన పద్ధతిలో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు చూడాలిపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటి గౌడ్ మోతీరాం నాయక్ కొత్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు...
కందుకూరి చంద్రశేఖర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామారెడ్డి

# బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేని పాలక పార్టీలు

రాజ్యాంగం లోని షెడ్యూల్ తొమ్మిదిలో బీసీ రిజర్వేషన్లను తక్షణమే చేర్చాలి బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతకై ఉద్యమాలే శరణ్యం ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ ప్రజాగొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడంలో పాలక పార్టీలకు చిత్తశుద్ధి లేదని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈరోజు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జబ్బర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 56% బీసీలు ఉంటే 42% రిజర్వేషన్లు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా జీవో 9 తీసుకువచ్చి పూర్తి చట్టబద్ధ లేకుండా స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి న్యాయస్థానంలో నిలబడకుండా చేసిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే బీసీలకు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. బీసీ రిజర్వేషన్లను రాజకీయ లబ్ధి కోసమే ఉపయోగించుకుంటున్నారు తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాలు అగ్రకులాలు చట్టసభలను శాసిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సామాజిక తరగతులను అణిచివేస్తున్నారని వారికి అండగా పాలక పార్టీలు పనిచేస్తున్నాయని ఈ క్రమంలో బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆ కుట్రలో భాగంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అంటూ కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ఇలాంటి బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల సాధనకై రాజకీయాల కతీతంగా ఉద్యమించడమే ఏకైక శరణ్యమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో బీసీ రిజర్వేషన్లను చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలను సంవత్సరాల తరబడి వాయిదా వేసి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ స్థానికంగా ప్రజలు అనేక సమస్యలతో సతమతమయ్యే విధంగా చేస్తున్నారని అందుకని తక్షణమే బిసి రిజర్వేషన్ల పై విధించిన హైకోర్టు స్టేను ఎత్తివేయించి స్థానిక ఎన్నికలను నిర్వహించే విధంగా తగిన చర్యలను చేపట్టాలని లేకపోతే ప్రజా ఆగ్రహానికి తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశం లో నరసింహులు సదానందం బాల్ సింగ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## బీసీ రిజర్వేషన్లకు అడ్డు

బీజేపీ, బీఆర్ఎస్‌లదే పాపం టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ జేబి శౌరి ఆగ్రహం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 10/ కొత్తగూడెం :సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించడాన్ని టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ జేబి శౌరి తీవ్రంగా ఖండించారు. ఈ దురదృష్టకర పరిణామాలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలదే కారణమని ఆయన ఆరోపించారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి%౬% ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి వీరాపురం రామలక్ష్మణ్ రావు, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ ల ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో జేబి శౌరి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటింటికి తిరిగి కులగణన చేసి, బీసీల జనాభాకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లను రూపొందించిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ – బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నాయని, బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఉందని, బీసీలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో ఆమోదించి గవర్నర్ కు పంపించగా, ఆమె బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. అగ్ర కులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని, మరి బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వర్ సింగ్, కాంగ్రెస్ నాయకులు మోరె రమేష్, షేక్ నిసార్ తదితరులు పాల్గొన్నారు.



## అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజా గొంతుక /మల్దకల్ అక్టోబర్ 10: గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగులు తమ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అర్వద్దీన్ ఆధ్వర్యంలో గ్రామ అధికారుల సమక్షంలో మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామంలో గ్రామ పరిసరాలు పరిశుభ్రత మరియు అంటువ్యాధులు తగు జాగ్రత్తలు పై గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు యువతకు అందరికీ తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగులు కేశవులు,హజ్రత్, స్వామి,భూపతి తమ ఆటపాట మాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.

## జిల్లా క్రీడల్లో అదరగొట్టిన ఎం.జె.పి.టి కొత్తగూడెం బి.సి బాలురు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం 69వ ఎస్.జి.ఎఫ్.జిల్లా స్కూల్ గేమ్స్ లో కొత్తగూడెం ఎం.జె.పి.టి.బిసి బాలురు ఘనవిజయం అండర్14,విభాగాల్లో కె. వెంకట్ సాయి 400 మీ 3వస్థానం4%౬%100 3వ స్థానం వాలీబాల్ 3వ స్థానం అండర్ 17 వాలీబాల్ 3వ స్థానం వీరిలో 6 విద్యార్థులు రాష్ట్ర స్థాయి ట్రయల్స్ కి ఎంపిక కావటం జరిగింది ఎం.సుందర్సింగ్–బి.ప్రణయ్. వాలీబాల్.వి.ప్రణయ్. వాలీబాల్.కె.వెంకటసాయి.ఎ.వర్షిత్–కబడ్డీ.జి.మనోజ్ కుమార్–ఖో-ఖో.కె.లోకేష్ వీరిని ఆర్.సి.ఓ. సి హెచ్ రాంబాబు, డి.సి.ఓ బ్యూలారాణి, ప్రిన్సిపాల్ కె.రామ్ సింగ్, ఎ.టి.పి. రాధిక, డి.డబ్ల్యు.వెంకటేశ్వర్లు కోచ్.సుధాకర్ ఉపాధ్యాయబృందం విద్యార్థులను అభినందించారు ఇంతటి ఘన విజయానికి కారణమైన కోచ్ సుధాకర్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని క్రీడలు విద్యార్థులకి చాలా ముఖ్యమని శరీరకంగా మానసికంగా ఉన్నతంగా ఉంటారాని జీవితంలో వచ్చే సమస్యలని సమర్థవతంగా ఎదుర్కోని ముందుకు వెళ్లడానికి క్రీడలు దోహదపడుతాయని ప్రిన్సిపాల్. రామ్ సింగ్ తెలిపారు.




## అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన రైల్వే ఉద్యోగి

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ స్థానిక రైల్వే క్వార్టర్స్ లో రైల్వే ఉద్యోగి ఎస్కె ఖాదర్ బాబు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిందిన సంఘటన స్థానికంగా సంచలనం రేపింది. గత రెండు రోజులుగా దుర్వాసన రావడంతో స్థానికులు చుట్టుపక్కల వాళ్ళు పరిశీలించగా ఆయన మృతదేహం పురుగుల పట్టి కనిపించింది. ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ పోదిలి వెంకన్న తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం11అక్టోబర్2025

# ఏ.డి.ఈ.ప్రభాకర్ రావు చేతుల

## మీదుగా పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఎం.బీ.బీ.ఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని గోరింట్ల ధన్యశ్రీ. తండ్రి గోరింట్ల వెంకటేశ్వరరావు.పేద విద్యార్థినికి ఆర్థిక సాయం 10.000. అక్షరాల పది వేల రూపాయలు అందించిన చర్ల మండల విద్యుత్ శాఖ ఏ.డి.ఈ.ప్రభాకర్ రావు.ఈ సందర్భంగా గోరంట్ల వెంకటేశ్వరరావు ప్రభాకర్ రావు కి ధన్యవాదాలు తెలిపారు. ప్రభాకర్ రావు మాట్లాడుతూ లక్ష్యం అనేది ఉంటే అది ఎప్పటికైనా ఎంత కష్టమైనా సాధించవచ్చు అని ధన్య శ్రీ చూసి నేర్చుకోవచ్చని చెప్పారు.తమ కుమార్తె కోసం ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కొన్న అతని తల్లిదండ్రులను ప్రభాకర్ రావు అభినందించారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తా రోకో



భీమారం ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ సమాజ్, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా లో బీసీలకు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రాస్తరోకోను నిర్వహించడం జరిగింది ఈ సందర్భాన్ని ఉద్దేశించి. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ , బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నా కూడా బీసీలకు రావాల్సిన హక్కులు రాకుండా పోవడం వల్ల బీసీలు వెనుకపాడుకు గురవుతున్నారని , ఈ రాష్ట్రము లో అనేక రకమైన బీసీ ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని బీసీ ప్రజలందరికీ హామీ ఇచ్చి ఆ మేరకు ఈ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవోను తీసుకొని రావడం జరిగింది. ఆ మేరకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ముందు పోతున్న తరుణంలో అగ్రవర్ణా లైలా రెడ్డిలు ఈ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లడం జరిగింది. నిన్న హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ను ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఆపడం జరిగింది. ఈ తీర్పు బీసీ మెజార్టీ ప్రజల మనోభాలకు వ్యతిరేకంగా ఉంది అని అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఇప్పటికైనా మెజారిటీ ప్రజలైన బీసీలకు అనుకూలంగా వ్యవహరించి బీసీలకు దక్కాల్సిన విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి ముందుకు రావాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ , టిఆర్ఎస్ బిజెపిలో ఉన్న బీసీ నాయకులందరూ ఏకతాటిపై వచ్చి బీసీ ప్రజలకు రావాల్సిన రిజర్వేషన్లు సాధించడంలో ముందు బాగానే ఉండాలని, లేనిపక్షంలో బీసీ ప్రజల ముందు మిమ్ములను దోషులుగా నిలబెడతామని హెచ్చరించడం జరిగింది. ఇప్పటికైనా హైకోర్టు కు అన్ని రాజకీయ పార్టీలను బీసీ రిజర్వేషన్ల పైన తమ అభిప్రాయాలు చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని బీసీ సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని బీసీల రిజర్వేషన్ల ను 9 షెడ్యూల్లో పెట్టడం కోసం కేంద్రం పైన ఒత్తిడి తీసుకొని రావాల్సిందిగా సూచించడం జరిగింది. కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీల ప్రజల మనోభాలతో చెలగాటం ఆడితే రాబోవు కాలంలో రాష్ట్రాన్ని స్తంభింప చేయడం జరుగుతుందని, అగ్రవర్ణాలు కూడా బీసీలకు రావాల్సిన హక్కులకు అడ్డుపడితే తెలంగాణలో అగ్రవర్ణ ఎమ్మెల్యేలు ఎంపీలకు ఓట్లతో బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కర్నే శ్రీధర్, ఏదునూరి రమేష్, విద్యార్థి ఉద్యమ నాయకుడు చేరాల వంశీ, బొలిశెట్టి లక్ష్మణ్, గరిగే చేరాలు, వైద్య భాస్కర్, వైద్య రవి, కట్కోజుల రమణాచారి, %జ% కంటి రవీందర్, నరసింహ చారి, రాళ్ల బండి రాజన్న, తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు స్టేను వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల బంద్ విజయవంతం



వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేను వ్యతిరేకిస్తూ బీసీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బంధు విజయవంతం చేశారు బంధు కార్యక్రమంలో బీసీ సంఘంతో పాటు కాంగ్రెస్ సీపీఎం ఏఐవైఎఫ్ బి ఎస్ పి ఎంఆర్పీఎస్ మాల మహానాడు టిడిపి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంధు చేయడం జరిగింది అనంతరం వలిగొండ మండల కేంద్రంలో చిట్యాల భువనగిరిప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 42 శాతం ఓర్వలేని రెడ్డి సంఘాలు అగ్రవర్ణాల నాయకులు కోర్టుకు వెళ్లి జీవో కు వ్యతిరేకంగా ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను కూడా వాయిదా వేయడంతో వారు మండిపడ్డారు ఈ కార్యక్రమంలో కంకల కిష్టయ్యసాయిని యాదగిరి చెరుకు శివయ్య సిరుపంగి స్వామి శీలం స్వామి బత్తిని రవీందర్ కాసుల వెంకన్న కొండూరు భాస్కర్ బత్తిని నగేష్ చిలుకూరి సత్తిరెడ్డి సహదేవ్ సురేందర్ ఐటి పాముల పుష్ప మహేష్ సాయికుమార్ గర్దాసు నరసింహ గుండు కృష్ణ రామ్ చందర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# 13న మంచిర్యాలలో.ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల కలెక్టరేట్ శుక్రవారం జాతీయ ఆయుష్ పథకంలో భాగంగా ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న హెూమియోపతి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయుష్ శాఖ, వైద్య శిబిరం ఇంచార్జ్ డా. సిహెచ్. స్పందన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన ముఖ్యమంత్రి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బీసీలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు స్థానిక ఏన్నికలో 42 శాతం ఇచ్చినట్లు నటించి బీసీలను మోసం చేసాడు.అని బి.ఆర్.ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు.కో కన్వీనర్ ఐనవోలు పవన్.బీసీ సెల్ అధ్యక్షుడు గోరంట్ల వెంకటేశ్వరావు.ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం డ్రామలో మంత్రులు బాగా నటించారు.బీసీల ఓట్లల కోసం ఇది కోర్టులో నిలబడదని తెలసికూడ అడవుడిగా జిఒ తీసుకొచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనుకున్నట్లే కోర్టు స్టే ఇచ్చింది.బీసీల ఆత్మ గౌరంతో ఆడుకొంటున్నారు.బీసీలకు 42 శాతం అమలు చేసే భాద్యత కాంగ్రెస్ పార్టీదే సాధ్యం కాని హమీలు ఇచ్చి మోసం చేయడం కాంగ్రెస్ నైజం రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని మోసం చేస్తుంది.ఉద్యోగస్థులనుఅంగన్వాడీ టీచర్లలను రైతులను మహిళలను చేనేత కార్మికులను ఆటోడ్రైవలను నిరుద్యోగులను.ఇలా అన్ని వర్గాల వారిని ప్రజలను మోసం చేసారు.ఇప్పుడు బీసీలను మోసం చేసారు.రాష్ట్రంలో బీసీలు 80 శాతం ఉన్నారు బీసీలు ఆలోచన చేస్తే ప్రభుత్వం ఆగదు ఎలక్షన్స్ పెడితే ఓడిపోతావు అని ప్రజలు కాంగ్రెస్ పార్టీపై వెతిరేకత ఉందని స్థానిక ఏన్నికలు జరగకుండా ఉండటానికి చేసిన డ్రామ బీ.సీలకు నిజంగా న్యాయం చేయానికుంటే కోర్టులో కేసు ఉండేది కాదు స్టే ఉండేదు కాదు.

# బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు బయటపడింది.ఆకోజుసునీల్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు వెలువరించిన తీర్పుపై స్పందించిన భద్రాచలం మండలం బి.ఆర్.ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ "బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి మళ్లీ బహిర్గతమైంది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీలను మోసం చేస్తూ నాటకాలు ఆడింది.తమ అనుకూల వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, నిన్న కావాలనే హైకోర్టులో విచారణను ఇవాల్టికి వాయిదా వేయించి%ా% ఇవాళ కోర్టు నుండి స్టే తెచ్చుకుంది అనేది స్పష్టమైంది. ఇది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తోందన్నది మరోసారి రుజువైంది."అలాగే, ఆయన మరింతగా పేర్కొంటూ"కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీ సామాజిక వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు నిజమైన న్యాయం చేయడంలో విఫలమైంది. ఈరోజు హైకోర్టు తీర్పుతో వారి అసలు ఉద్దేశం బట్టబయలైంది" అన్నారు.అసెంబ్లీలో బారాస శాసనసభ్యులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఒకసారి రాజ్యాంగబద్ధంగా అని మరొకసారి పార్టీ పరంగా అని మరొకసారి జీవో ద్వారా అని రకరకాలుగా మంత్రులుమాట్లాడుతున్నారని అన్నారు.బీసీల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసంబీ.ఆర్.ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తుందని, ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని ఆకోజు సునీల్ కుమార్ స్పష్టం చేశారు.

# తెలంగాణ భవన్ వద్ద ఉద్యమకారుల అరెస్టు



హైదరాబాద్ ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించకపోవడం కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులో ఉద్యమకారుల అంశాన్ని చేర్చకపోవడం ఎందుకు చేర్చలేదు అని అడగడానికి శుక్రవారం తెలంగాణ భవన్ కు వెళ్లి బిఆర్ఎస్ నాయకులకు మెమొరండం సమర్పించడానికి వెళ్లిన మలిదశ ఉద్యమకారులను పోలీసుల అక్రమంగా అరెస్టు చేసి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్కు తరలించారు అరెస్టు పట్ల ఉద్యమకారులు మండిపడ్డారు




# ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ప్రిన్సిపల్ బి జైదాస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ విద్యార్థుల చేత క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాలలో పిచ్చి మొక్కలు తొలగించుట పరిసరాలను శుభ్రపరచుట చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి.తౌరియా మరియు బి ఉపేందర్ ఆర్ సి ఎహె సాంబయ్య,జి విక్రమ్ జి కృష్ణ టీ నాగరాజు ఎం లాలయ్య, కె కొండలరావు మిగిలిన అధ్యాపకులు అందరూ పాల్గొన్నారు.

# జెసిబి సహాయంతో చర్చిని సిలువను కూల్చివేసిన స్థలాన్ని

## పరిశీలించిన తహసిల్దార్ మద్దెల రమాదేవి

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 9:30 గంటల సమయంలొ జెసిబి సహాయంతో చర్చిని సిలువను కూల్చివేసి ఎన్ఎస్పి కాలువలలో పడవేశారు. విషయం తెలుసుకున్న మండల తహసిల్దార్ శుక్రవారం సంఘటన స్థలానికి చేరుకొని కార్యాలయ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి. బాధితుడు కొత్తపల్లి రాంబాబును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిలువ ను జెసిబి సహాయంతో ఎన్ఎస్పి కాలువలు పడవేసిన స్థలాన్ని కూడా పరిశీలించి చర్చి బాధితులు కొత్తపల్లి రాంబాబు, గ్రామస్తుల సమక్షంలో పంచినామా చేసి సిలువను తహసీల్దార్ కార్యాలయం కు తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వసీదా సుల్తానా జి పి ఓ లు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.






RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల..

మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 10) కాంగ్రెస్ బాకీ కార్డ్' విడుదల చేసిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ రూపొందించిన బాకీ కార్డును బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ఆరు గారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారనీ ఆరోపించారు. హౌస్ అరెస్టులు చేస్తే బిఆర్ఎస్ పార్టీ భయపడేది కాదనీ , ఎన్ని అరెస్టులు చేసిన, కేసులు పెట్టిన కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ భయపడేది కాదని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు.ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. కాగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులోనీ వివరాలను వివరించాలని దిశ నిర్దేశం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయన్నారు. మోసపోతే గోస పడతామని ఎన్నికలకు ముందు కేసీఆర్ పదే పదే చెప్పారు, అదే ఇవాళ నిజమైందన్నారు. ఎకరానికి రూ.15,000 ఇస్తామన్న హామీ ఏమైంది? అది బాకీ, రూ.2 లక్షల రుణమాఫీ ఊసేలేదు, అది బాకీ, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి చేతులెత్తేశారు,అది కూడా బాకీనే. ఇవన్నీ బాకీ కాదా?" అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాల హామీ బాకీ. నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, 22 నెలలుగా ప్రతి నిరుద్యోగికి వేలల్లో బాకీ పడింది. ఈ మోసానికి కాంగ్రెస్ ఏం సమాధానం చెప్తుంది? "మహాలక్ష్మి పథకం పేరుతో ఆడబిడ్డలను ఇంత దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం మరొకటి లేదు,నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పినరు బాకీ పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక పెళ్లైన ఆడబిడ్డలకు తులం చొప్పున బంగారం బాకీ అయ్యారని వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్,ఆర్ కె శ్రీనివాస్, విశ్వం, మాయ. మల్లేశం, కో కన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్ లింగారెడ్డి, మెదక్ హవేలీఘన్పూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, నాయకులు ప్రభు రెడ్డి, కిష్టయ్య, ఎలక్షన్ రెడ్డి,ఇస్మాయిల్, బట్టి. ఉదయ్, సాంబశివరావు, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి నారాయణ, ప్రభాకర్ రాములు, బాలయ్య, మోహన్, మండల నాయకులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.








# నాయకుడా..? సేవకుడా..? పాతులవత్ రఘు నాయక్

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రఘునాయక్ (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం పరిధికి చెందిన ఏనుగు చెరువు తండా.. రఘు నాయక్ మాట్లాడుతూ.. పెద్దపల్లి నాగారం గ్రామం పెట్రోల్ బంక్ నుండి ఏనుగు చెరువు తండ వరకు పూర్తిగా రోడ్డుకు అడ్డంగా చెట్లు రావడంతో.. సొంత డబ్బులతో.. ఏనుగు చెరువు తండా వెళ్లే దారి పూర్తిగా.. చెట్లను తీసివేయడం జరిగింది.. గత కొద్ది రోజులుగా.. మూలమలుపులు ఎక్కువగా ఉండడం వలన చీకటి అయిపోతే విద్యుత్ లైట్లు లేకపోవడంతో చెట్లు పూర్తిగా రోడ్డుకు అడ్డంగా ఉన్న కారణంగా.. రోడ్డుపై వెళ్లే వాహనదారులకు చాలామంది ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న రఘునాయక్ వెంటనే స్పందించి.. సొంత డబ్బులతో.. మూలమలుపులలో చాలామంది చెట్లు పెద్ద ఎత్తున ఉన్న కారణంగా.. కింద పడే అవకాశం ఉంది అంటూ.. ఏనుగు చెరువు తండావాసులకు ఎలాంటి ఇబ్బందులు కలవకూడదని ఈ యొక్క కార్యక్రమం చేపట్టానని తెలియజేశారు ఏనుగు చెరువు తండా ప్రజలు రఘు నాయక్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో పెద్దపులినాగారం వాసులతోపాటు ఏను చెరువు తండా వాసులు ఈ పాల్గొనడం జరిగిందని తెలియజేశారు

# రాష్ట్రస్థాయికి జిల్లా జట్టుల ఎంపిక



చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) ఉమ్మడి నల్గొండ జిల్లా ( సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి) 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్ర సెలక్షన్స్ అండర్ 14 ,17 మరియు 19 మల్కంబ్ క్రీడల జిల్లాస్థాయి ఎంపిక త్రినిటీ పాఠశాల యందు ఉత్సాహంగా త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల ,విద్యాసంస్థల చైర్మన్ కేవీ బి కృష్ణారావు నిర్వహణలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గురువా రావు ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కే దశరథ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పీఈటి అసోసియేషన్ కార్యదర్శి పి కృష్ణమూర్తి గౌడ్ మండల ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కే లింగయ్య గాంధీ గ్లోబల్ ట్రస్ట్ రెండు రాష్ట్రాల కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి వ్యాయామశిక్షకులు శోభ బిక్కు నాయక్ ముదావత్ గోపాల్ కిరణ్ వెంకటేష్ నరేష్ హిందూ మంజుల పాఠశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అండర్ 14 ,17 మరియు 19 విభాగాలకు రాష్ట్రస్థాయి పోటీలకు ఒక్కొక్కవిభాగానికి 12 చొప్పున బాల బాలికలను ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్రస్థాయి మల్కంబ్ పోటీలు చౌటుప్పల్ మండలంలో వచ్చేనెల త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరుగుతాయని ఈ పోటీలకు రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల భాగస్వామ్యం ఉంటుందని. ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి దశరథ రెడ్డి ప్రకటన చేశారు.



# సర్వాయ్ పాపన్న స్ఫూర్తి ఆదర్శనీయం: కెఎల్ఆర్

బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం.రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.మహేశ్వరం మండలం అమీర్ పేటలో ఓటచోరీ పై సంతకాల సేకరణలో భాగంగా తెలుగు చక్రవర్తి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని భూస్వాములు, జాగీర్ దార్లను ఎదిరించిన యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు.తెలంగాణ పౌరుషాన్ని మొఘల్ సామ్రాజ్యానికి చూపి... గోల్కొండ కోటపై విజయపతాకం ఎగరేసిన సామ్రాట్ సర్దార్ జీ అన్నారు.ఆయన స్ఫూర్తితోనే బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి 42శాతం రిజర్వేషన్లు కల్పించారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.హైకోర్టు తీర్పు నేపథ్యంలో తాత్కాలికంగా ఎన్నికలు వాయిదా పడ్డా... పార్టీపరంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్లలో వెనక్కి తగ్గబోమని కిచ్చెన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాటం

గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే సిపిఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. శుక్రవారం రోజున కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బండారు నరసింహ అధ్యక్షతన పార్టీ చౌటుప్పల మున్సిపల్ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని అన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు సాధించుకున్నామని అన్నారు. సిపిఎం పార్టీ ప్రాతినిధ్యం వహించిన గ్రామాలలో, మండలాలలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా గ్రామాల, మండలాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలలో వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, కార్మికుల,చిరు వ్యాపారుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలలో ముందుండి పనిచేసి హక్కులు సాధించిన సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఉస్కాగుల శ్రీను, పర్ని ధర్మారెడ్డి, భావండ్లపల్లి స్వామి, తూర్పునూరు మల్లేశం, చీపురు ఈ దయ, సిలివేరు జంగయ్య, బొడ్డు అంజిరెడ్డి, మోగుదాల రాములు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# పటాన్చెరు పట్టణ పరిధిలో కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా భావిస్తున్నాను మాదిరి ప్రిథ్వీరాజ్

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 10 శివభక్తులు బ్రహ్మశ్రీ దోర్భల గుణాకర్ శర్మ ఆధ్వర్యంలో సంస్కృతి నిర్మాణ్ ట్రస్ట్ వారు పటాన్చెరులో నిర్వహించబోతున్న మహా కోటి దీపోత్సవం కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన పత్రికను టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ట్రస్ట్ సభ్యులు మర్యాదపూర్వకంగా అందజేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఈ మహా దీపోత్సవం అక్టోబర్ 22వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు పటాన్చెరువు డివిజన్ పరిధిలోని వాల్యూ మార్ట్ ఎదురుగా జరగనుందని తెలిపారు ఆహ్వానాన్ని స్వీకరించిన మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ లోకహితానికి సమాజ శాంతి స్థాపనకు దోహదపడే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన సహకారం ఎప్పుడూ అందిస్తాను అని తెలిపారు అదే విధంగా నెలరోజుల పాటు మహోన్నతంగా జరగబోయే శ్రీ హరి హరుల మహా కోటి దీపోత్సవం లో పటాన్చెరు పరిధిలోని ప్రతి భక్తుడు పాల్గొని దీపాలను వెలిగించి పటాన్చెరు పట్టణ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభను మరింత పెంచాలని ప్రజలను ఆయన కోరారు

# కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల పరిధిలో గల గోవిందపురం (ఎల్) గ్రామంలో ఏసుప్రభువు మందిరాన్ని శిలువను కూల్చిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే గురువారం రాత్రి 9:30 గంటల సమయంలో చర్చి పాస్టర్ కొత్తపల్లి రాంబాబు చర్చి దగ్గరకు వెళ్ళగా జెసిబి సహాయంతో నిట్ట నిలువునా సిలువా ప్రేమ మందిరంలో ఏర్పాటుచేసిన రేకుల షెడ్డు ను మరియు సిలువను కూల్చిన దుండగులు. సిలువను కొంత దూరంలో గల సాగర్ కాలవలో



పడవేసినారు..భయాందోళనలో బాధితులు. ఈ సంఘటనపై చర్చ్ పాస్టర్ కొత్తపల్లి రాంబాబు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి సంఘం ఏర్పాటు చేసుకొని ప్రార్థనలను నడిపిస్తున్నట్లు తెలిపారు. కానీ ఇలా జరగటం చాలా దురుష్టకరమని బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# టీపీసీసీ డాక్టర్ సెల్ మెడికల్, హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజీవ్‌ను మూడ్ శంకర్ నాయక్ కలిశారు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడ్ శంకర్ నాయక్ శుక్రవారం గాంధీభవన్‌లో టీపీసీసీ డాక్టర్ సెల్ మెడికల్, హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజీవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో పార్టీకి సంబంధించిన వివిధ అంశాలు, స్థానిక ఆరోగ్య కార్యక్రమాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై చర్చ జరిగింది.మూడ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, మండలంలో ఎస్టీ సమాజ అభివృద్ధికి పార్టీ ప్రత్యేకంగా పనిచేస్తున్నదని, అన్ని కార్యక్రమాలు సమన్వయంతో, సామాజిక దృష్ట్యా అమలు చేయబడుతున్నాయని చెప్పారు.డాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ, ఆరోగ్య సేవలు, మెడికల్ పంచాయతీ స్థాయిలో సమాజానికి ఉపయోగకరమైన కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేయడానికి ప్రయత్నిస్తామని, అలాగే ఎస్టీ సమాజ యువతకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.సమావేశం ఆధ్యాత్మిక, సౌహార్ద వాతావరణంలో సాగింది. ఈ కలయిక స్థానిక ప్రజల సమస్యలను సమగ్రంగా చర్చించడానికి, కాంగ్రెస్ పార్టీ స్థానిక కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి ఒక కీలక అవకాశం గా భావిస్తున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం11అక్టోబర్2025

# నరసింహా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త నెల్ల నరసింహా అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన రాజీవ్ స్మారక ట్రస్ట్ సీనియర్ సభ్యులు ఖయ్యూం , నల్ల నరసింహ మరియు చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బక్క కిషన్ ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్ ఉప సర్పంచ్ తీగల చంద్రయ్య మండల ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్లు చెక్కయాదయ్య,గడ్డం సత్తయ్య బ్లాక్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బక్క నరసింహ పార్టీ సీనియర్ నాయకులు దొప్పఅంజయ్య ,దొప్ప బిక్షపతి, గౌలికర్ ప్రభాకర్, బక్క స్వామి, బక్క సైదులు, చీమకండ్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు

# ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య



ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 10 )ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లి తండాలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...తండాకు చెందిన కేతావత్ విజయ్ కుమార్(32) మార్కెటింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.కాగా గత రెండు రోజులుగా దిగులుగా ఉంటున్నాడు.పని నిమిత్తం గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించ లేదు.దీంతో చుట్టూ పక్కల వెతికారు.శుక్రవారం ఉదయం వెతుకుతుండగా తండా సమీపంలో అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు.పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తండ్రి రామ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# వరి క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ విస్తరణ అధికారులు



భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:భీమారం మండలంలోని దాంపూర్ మరియు ధర్మారం గ్రామంలో వరి పంట క్షేత్రాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్.వరి పంటలో ఆకు చుట్టు పురుగు, కాండం తొలుచు పురుగు మరియు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు గమనించినట్టు తెలపడం జరిగింది. దీని నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 75%ఎస్ సి 200%స్త్ర%, లేదా క్లోరాంత్రానిలిప్రోల్%ఽ% 60ఎంల్ లేదా వేప నూనె 1500 పీపీఎం 500 %ఎశ్రీ% మరియు హెక్సాకోనజోల్ంజేనిబ్ 500గ్రా, ప్లాంటోమైసిన్ 80గ్రా,ఎకరానికి కలుపుకొని పిచికారి చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బొల్లంపల్లి అరుణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# శంషాబాద్ మండల స్థాయి కో-కో పోటీల్లో ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ విద్యార్థినుల విజయం

– విద్యార్థినుల ప్రతిభపై ప్రిన్సిపాల్ ఫాదర్ కమల్ ఫ్రాన్సిస్ హర్షం వ్యక్తంశంషాబాద్, అక్టోబర్ 10(ప్రజా గొంతుక) శంషాబాద్ మండల స్థాయి కో–కో క్రీడా పోటీల్లో ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచి పాఠశాలకు ఘనత తీసుకువచ్చారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ కమల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ"మన విద్యార్థినులు క్రీడా రంగంలో చూపించిన చురుకుదనం, కృషి ఎంతో ప్రశంసనీయం. కో–కో ఆటలో మండల స్థాయిలో విజయం సాధించడం గర్వకారణం. క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి. ఇలాగే క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగితే రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధిస్తారని నమ్మకం ఉంది," అన్నారు.అలాగే పీఈటీ లైన ఆనంద్, రవి, రాజు విద్యార్థినులకు నిరంతరం మార్గదర్శకత్వం అందించినందుకు ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థినులు భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ ముందుండి విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థినులు, టీచర్లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో మార్మోగింది.



# బీసీల ఆత్మగౌరం పై దెబ్బ..

## ప్రజా గొంతుక వర్ధన్నపేట



బీసీ.ల ఆత్మగౌరవం దెబ్బతీసేలాలి కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగలి ఖండిస్తున్నాం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్.వన్నాల వెంకటరమణలిముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలి.అందరి ముందు నేను నిన్ను కొట్టినట్టు నటిస్తా నీవు ఏడ్చినట్టు నటించు అన్నట్లు ఉంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరు.బీసీ సమాజంతో నాటకలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ఇప్పటికైనా బీసీ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా చేయాలి.నిన్న బీసీ రిజర్వేషన్ల జీవోను స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసే విషయం సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులకు ముందే తెలుసు కావాలనే తెలంగాణ ప్రజలతో నాటకాలు ఆడుతు. ఎన్నికల పేరుతో కాలయాపన చేస్తూ పబ్బం గడుపు కుంటు, ఎన్నికలను దాటవేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం. భారతదేశ చరిత్రలో సుప్రీంకోర్టు, హైకోర్టు నోటిఫికేషన్ వచ్చిన తర్వాత స్టే ఇచ్చిన దాఖలలు ఎప్పుడు ఇవ్వలేదు మొట్ట మొదటి సారిగ అది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కే దక్కింది. లి60 సంవత్సరాలు ఈ దేశాన్ని పరిపాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ, బీసీల మీద ఎప్పుడు ప్రేమ చిత్తశుద్ధి చూపలేదు.బీసీలు అంటే ఒక ఓటర్లుగా చూసింది తప్ప వాళ్ళ అభివృద్ధికి పాటుపడలేదు, లిభారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే బీసీల కు అండదండగా ఉంటూ బీసీలలో సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం తీసుకువచ్చింది కనుకనే ఈరోజు తెలంగాణ రాష్టం లో కాంగ్రెస్ పార్టీ బీసీల జపం చేస్తా ఉంది బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణగదొక్కడం కోసమే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎలక్షన్ల పేరుతో ఒక డ్రామా చేస్తుంది మీకు దమ్ముంటే చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ 42 శాతం ప్రకారం బీసీ ఎమ్మెల్యేలను బీసీ మంత్రులను చెయ్యండి అప్పుడు తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్ముతారు తప్ప ఇట్లాంటి డ్రామాలకు బీసీలు విచ్చిన్నం కారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేసి బీసీనీ ముఖ్యమంత్రి చేయాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై న్యాయస్థానం స్టే ఇవ్వడం సరికాదు నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయద్దు సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న స్టే విధించడం బీసీ హక్కులను కాల రాసింది కాంగ్రెస్ ప్రభుత్వం రెండు మూడు రోజులు సమగ్రంగా విచారించాల్సి ఉన్నప్పటికీ హడావిడిగా ఎందుకు తీర్పు ఇచ్చారు.ఇప్పటికైనా సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయపరమైన లొసుగులు సవరణలు చేసుకొని ఎన్నికలు అదే సమయానికి సజావుగా జరిగేటట్టు చూసి తెలంగాణ ప్రభుత్వం ప్రజల యొక్కవిశ్వాసాలను ప్రతిష్టను హుందాతనాన్ని కాపాడాలి.బీసీ లంతా ఈ సమయంలో కలిసికట్టుగా ఈ ప్రభుత్వం మీద పోరాడి మన రిజర్వేషన్లు సాధించుకోవాలని అన్నారు .

డాక్టర్.వన్నాల వెంకటరమణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



# హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బంద్ కు పిలుపునిచ్చిన భీమారం మండల బీసీ సంఘం నాయకులు

భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి : హైకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో భీమారం మండల కేంద్రంలో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీ వర్గాల నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలు షాపులను మూసివేసి, మంచిర్యాల%–%చెన్నూరు జాతీయ రహదారిపై బాటాయించి నిరసన తెలిపారు.బీసీ నాయకులు మాట్లాడుతూ, “బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి రెడ్డి జాగృతి నేతలు ప్రయత్నించడం దారుణం. బీసీలను తక్కువ చేసి మాట్లాడుతున్నారు. రిజర్వేషన్లు ఇవ్వకపోతే బీసీల శక్తి ఏంటో చూపిస్తాం” అని హెచ్చరించారు. తరువాత బీసీ సంఘం నేతలంతా కలిసి ఈ వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియజేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బీసీ ఐక్య వేదిక నాయకులు పాల్గొనగా, వారికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు సంఘీభావం తెలిపారు.




# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంపై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 10/ కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రి నర్సింగ్ కళాశాలలో శుక్రవారం 10.10.2025 ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా? కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెయిన్ ఆసుపత్రి సైకియాట్రిస్ట్ డా? విశ్వమేధి హాజరయ్యారు. ఆయన నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు మానసిక ఆరోగ్యం ప్రాధాన్యత గురించి వివరించారు. ముఖ్యంగా: మానసిక రుగ్మతలు అంటే ఏమిటి.,వాటికి గల కారణాలు , ఆ రుగ్మతల లక్షణాలు ,వాటిని నివారించే మార్గాలు ,.గురించి సమగ్రంగా అవగాహన కల్పించారు. నర్సింగ్ విద్యార్థినులు భవిష్యత్తులో రోగులకు చికిత్స అందించే క్రమంలో మానసిక ఆరోగ్య సమస్యలను ఎలా గుర్తించాలి, ఎలా సహాయం చేయాలి అనే అంశాలపై డా? విశ్వమేధి ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారిణి డా? లలిత, స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ శ్రీమతి రేణుక, ఫ్యాకల్టీ సభ్యులు లలిత లక్ష్మి, రెహానా, నాగహేమ తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణలో మానసిక ఆరోగ్యం పాత్రపై సంస్థ తన నిబద్ధతను ఈ కార్యక్రమం ద్వారా మరోసారి చాటింది.

# ఘనంగా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకుశోర్ రామచంద్రపురం అక్టోబర్ 10.పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టి సామాజిక బాధ్యతను చాటుకున్నారు.తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల చిన్నారుల కోసం రెండు వాటర్ ప్యూరిఫైయర్లు ఏర్పాటు చేశారు. వీటిని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు లవణ్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్, సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తూర్పు శ్రీనివాస్ మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకే కాకుండా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందిన రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సేవలు మరువలేనివి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, ఎం. సురేష్, అరుణ్ గౌడ్, బి. మురళి, రవీందర్ రెడ్డి, హరీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం



కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ ప్రజా గొంతుక అక్టోబర్ 10 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:హైకోర్టు తీర్పు తో తెలంగాణ లో ఆగిన ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ పత్రికా ప్రకటన తో మాట్లాడుతూ.సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బిసి లకు ఇచ్చిన హామీ మేరకు దేశంలో నే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది అని అన్నారు.హామీ అమలు మేర కు బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించింది అన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 తో,స్థానిక ఎన్నికల నోటిఫికేషన్పై హైకోర్టు స్టే విధించించడం దురదృష్టకరమన్నారు.బీఆర్ఎస్ బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని.బీసీలకు న్యాయం జరగాలని అభిప్రాయపడ్డారు.బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు.బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్న సమయంలో కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు.బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు.బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




# స్థానిక ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలి



ప్రజా గొంతుక అక్టోబర్ 10 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి స్థానిక ఎన్నికలలో ఎస్సి షెడ్యూల్ కులాలకు రిజర్వేషన్లు కల్పించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాస్ రావు,మాల మహానాడు మండల నాయకులు వరకా రుక్మద్దరావు,సీనియర్ నాయకులు గుమ్మడి దేవస్వామి,కాళ్ళ నాగరాజు,మరియు అడ్వకేట్ గోలి సందీప్ కుమార్ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీ షెడ్యూల్డ్ కులాల వారికి ఒక్క సీటు కూడా కేటాయించకుండా రిజర్వేషన్లు పూర్తిగా విస్మరించడాన్ని ఎస్సీ కులస్తులు తీవ్రంగా ఖండిస్తూ.ఇది రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం,సమానత్వం హక్కులకు మరియు ఎస్సీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్య అని మండిపడ్డారు.ఎస్సీ కులస్తుల యొక్క డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని రాజ్యాంగం ప్రకారం ఎస్సీలకు జనాభా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని జిల్లాలో ఎస్సీలకు సున్నా (0) రిజర్వేషన్లు కేటాయించడం అనేది రాజ్యాంగ స్ఫూర్తిని,సామాజిక న్యాయాన్ని పూర్తిగా కాలరాయడమే అని మొండిపడ్డారు.ఎస్సీల ప్రాతినిధ్యం ప్రశ్నార్థకం,జిల్లాలో చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్న ఎస్సీ జనాభాకు స్థానిక పాలనలో ప్రాతినిధ్యం లేకుండా చేయడం వలన,వారి సమస్యలు,అభిప్రాయాలు పరిష్కారం కాకుండా పోతాయి అని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదు అని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఎస్సీల రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వ యంత్రాంగం మరియు సంబంధిత అధికారులు ప్రదర్శించిన నిర్లక్ష్యం మరియు బాధ్యతారాహిత్యాన్ని తీవ్రంగా ఖండిస్తు.తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు ఎన్నికల సంఘాన్ని వెంటనే మేల్కొని,ఈ చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దాలని,తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని జిల్లా స్థానిక ఎన్నికలలో పాత రిజర్వేషన్ల జాబితాను వెంటనే పునఃసమీక్షించాలి అనే ప్రభుత్వాన్ని కోరారు.రాజ్యాంగబద్ధంగా జిల్లాలోని ఎస్సీ జనాభా అనుగుణంగా తగినన్ని సీట్లను ఎస్సీ (షెడ్యూల్డ్ కులాల) వారికి రిజర్వ్ చేయాలి అని.ఈ రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియలో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అని ఎస్సీలకు న్యాయం జరిగేంత వరకు,ఎస్సీ సమాజం మరియు వారికి మద్దతు ఇచ్చే ప్రజా సంఘాలతో కలిసి తగిన విధంగా పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితుడైన

# కట్టా సుధాకర్ రెడ్డికి బీజేపీ నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు



– మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలతో మరింత ఆధ్యాత్మిక సేవలు అందించాలని ఆకాంక్షషాద్ నగర్, అక్టోబర్ 10(ప్రజా గొంతుక) శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించబడిన శ్రీ కట్టా సుధాకర్ రెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ "భగవాన్ శ్రీ మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలతో సుధాకర్ రెడ్డి మరింత ఆధ్యాత్మిక సేవలకు ముందడుగు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆయన సేవా భావం, సమాజానికి అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమవుతాయి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు గిరివర్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. సమావేశం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

# ఏసుక్రీస్తు ప్రేమమందిరాన్ని,( చర్చి )కూల్చిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలి..



న్యూ డెమోక్రసీ నేత ఎం గిరి డిమాండ్..... ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్. బోనకల్ మండల పరిధిలో గల గోవిందపురం (ఎల్) గ్రామ శివారులో గల చర్చిని కూల్చిన ప్రదేశాన్ని గ్రామస్తులతో కలిసి సందర్శించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి.. ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ గోవిందాపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి రాంబాబు ఏడు సంవత్సరాల నుండి వారసత్వంగా వచ్చిన తన పట్టా భూమిలో ఏసుక్రీస్తు చర్చిని తన స్వయంకృషితో రేకుల షెడ్డు తో నిర్మించుకొని తనవిశ్వాసాలు ఆధారంగా ప్రార్థనలు నడుపుకుంటున్నాడు ఎవరికి ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నడుస్తున్న చర్చిని గత రాత్రి 9:30 ప్రాంతంలో కొందరు దుండగులు ఉద్దేశపూర్వకంగానే ఉన్మాదంతో మత పిచ్చితో ఒక జెసిపి లాంటి యంత్రంతో రేకుల షెడ్ ని కూల్చి వేసినట్లుగా స్పష్టంగా అక్కడ ఆనవాళ్లు కనపడుతున్నాయి కూల్చివేత మనుషులతో అయ్యే పని కాదని కావాలనే కుట్రతో అరాచకాలు చేయాలని వక్రబుద్ధితో చేసినట్టు ఎవరికైనా అర్థమైద్ది స్వయంగా వచ్చి పరిశీలించిన తెలిసిపోద్ది, ఆస్థలంలో సిమెంటు ఇనుము తో నిర్మించినటువంటి ఏసుక్రీస్తు శిలువను తీసుకొని నాగార్జునసాగర్ బ్రాంచ్ కెనాల్లో పడవేసినారు ఇది మనుషులకు సాధ్యం కాదు అది చాలా బరువు గల సిలువ, జెసిపి గాని ప్రోక్లైన్లతో గాని తీసుకుపోయి చర్చికి కొద్ది దూరంలో ఉన్న కాలువలో పడవేయటం దుర్మార్గమైన అనాగరికమైన చర్య,, ఇది ఒక్కరు ఇద్దరితో అయ్యే పని కాదని దీని వెనక ఎవరెవరు ఉన్నారో వాస్తవాలు బయటికి రావాలి, ముఖ్యంగా గ్రామం, మరియు మండలంలో ఉన్న అన్ని రాజకీయ పక్షాలు స్పందించాలని ఇటువంటి అరాచకమైన చర్యలను అందరూ ఖండించాలని కోరుతున్నాము 9:30 ప్రాంతం రాత్రి అంటే అది రాకపోకలు జరిగే టైమే, పెద్ద సమయమే కూడా కాదు అంత ధైర్యంగా ఒక మత విశ్వాసానికి సంబంధించిన చర్చిపై దాడి చేసి ధ్వంసం చేయడం మామూలు విషయం కాదని ఇది క్రైస్తవుల మత విశ్వాసాల పై జరిగిన దాడిగా భావిస్తున్నాం ఈ దాడి చేసిన వారు,,దాడి వెనక ఉన్నవారు ఎంతటి పెద్దవారైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం, ఈచర్చి ధ్వంసం ఘటనపై ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థతో తో విచారణ జరిపించాలని కోరుతున్నాంపక్కనే నిర్మాణంలో ఉన్న ఇంటర్నేషనల్ ఇంటిగ్రేట్ స్కూల్ చుట్టూరా పెద్దపెద్ద సీసీ కెమెరాలు ఉన్నాయని చర్చికి కొద్ది దూరంలో ఉన్న ఎల్లమ్మ గుడి దగ్గర కూడా సీసీ కెమెరాలు ఉన్నాయని తక్షణమే అధికారులు ఆసీసీ ఫుటేజీని స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాం ఇది మత విశ్వాసాలకు సంబంధించిన సున్నితమైన అంశం నేడు దేశ వ్యాప్తంగా క్రిస్టియన్ల పై చర్చిలపై దాడులు జరుగుతున్న విషయం నిత్యం చూస్తున్నాం ఈ చర్చిని ధ్వంసం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రశాంత వాతావరణం ఉండేలాగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# హైకోర్టు తీర్పుకు

## వ్యతిరేకంగా బీసీ సంఘాల నిరసన

జగిత్యాల జిల్లా అక్టోబర్ 10 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల జాతీయ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కమార్ ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున బీసీ సంఘాల ప్రజలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా జారీ చేసిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడం పట్ల బీసీ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ తీవ్రంగా ఖండించారు రాబోయే కాలంలో బీసీల రాజ్యాధికారం కోసం బీసీలంతా ఏకమై ముకుమ్మడిగా బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ముందుకు సాగేందుకు ఒత్తిడి తీసుకురావాలని ప్రతి ఒక్కరూ ముందుకు సాగి త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని పలువురు నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఏదైతే ఇప్పటివరకు బీసీలకు రావలసిన జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించే పక్రియను ఎవరైతే అడ్డుకుంటున్నారో వారికి అగ్రవర్ణాల పోకడను మానుకోవాలని బీసీ సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్ హితవు పలికారు.కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే కొంతమంది ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి గర్వందుల శేఖర్ గౌడ్,బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు బండారి బీరయ్య, బీసీ సంఘం సలహాదారుడు ముల్క రాజేశం,మాజీ సింగిల్ విండో చైర్మన్ చిందం తిరుపతి,మాజీ సహకార సంఘం డైరెక్టర్ తోటమల్లేశం, కట్ల సత్తయ్య, చెట్లతిరుపతి,పుల్కం జలపతి,బాగినేని మల్లయ్య,గంగుల కొమురెల్లి, గొల్లపల్లి రామచంద్రం,వరద రాము,కొత్తపెల్లి భాస్కర్,గర్వందుల రాజు గౌడ్,పలుమారు అంజయ్య నాంపల్లి రమణాచారి,అంగలి సంతోష్ బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# లో వోల్టేజ్ విద్యుత్ సమస్య పరిష్కరించాలి

మాజీ వార్డ్ మెంబర్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో అంగడి బజార్ నుండి గ్రామ పంచాయతీ ఏరియాలో చాలా కుటుంబాలకు ఓకే ట్రాన్స్ఫారం ఉండడం వల్ల లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతుందని మాజీ వార్డ్ మెంబర్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలంటే మరొక ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తే లో వోల్టేజ్ సమస్య తగ్గుతుందని సూచించారు.అధికారులకు ఎన్నోసార్లు చెప్పడం జరిగింది కానీ లో వోల్టేజ్ సమస్య తీరడం లేదని ఇప్పటికైనా లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా సాయంత్రం ఇండ్లలో టీవీలు,ఫ్యాన్లు,ఫ్రిడ్జ్లు, పాడైపోతున్నాయని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరడం జరుగుతుంది.

## దళిత చీఫ్ జస్టిస్‌పై దాడి తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ



అక్టోబర్ 13: చలో కలెక్టరేట్ %-% నల్లజెండా నిరసన,అక్టోబర్ 17: మండలాల వారీగా ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి,అక్టోబర్ 22: చలో హైదరాబాద్ %-% భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:) శంషాబాద్,భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయవ్యవస్థ,రాజ్యాంగ స్ఫూర్తి,ప్రజాస్వామ్య విలువలపై దాడి చేసినట్టేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ తీవ్రంగా ఖండించారు.శంషాబాద్‌లోని సిద్ధంకి డా.బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల రంగారెడ్డి జిల్లా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ:-సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి మీద లాయర్ రాకేష్ కిషోర్ చేసిన దాడి దేశ ప్రజాస్వామ్యానికి మచ్చ అని పేర్కొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడటానికి సుప్రీంకోర్టు ఈ ఘటనను సుమోటోగా తీసుకొని, దాడికి పాల్పడిన అడ్వకేట్‌ను తక్షణమే అరెస్ట్ చేసి, దాడి వెనుకున్న శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఒక దళితుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నది ఓర్వలేని ఆధిపత్య శక్తులు ఈ దాడికి పాల్పడ్డాయి.ఇది కేవలం వ్యక్తిపై కాకుండా దళిత ఆత్మగౌరవంపై దాడి అని మండిపడ్డారు.దాడి చేసిన లాయర్ రాకేష్ కిషోర్‌పై శాఖపరమైన చర్యలకే పరిమితం కాకుండా అతని బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని రద్దు చేసి చట్టప్రకారం కఠిన శిక్షలు విధించాలని ఆయన కోరారు.చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడికి నిరసనగా,గౌర్ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 10 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా.సనాతన ధర్మం పేరుతో మత ద్వేషాన్ని పెంచుతూ,వీధుల్లో ఉన్నంతగా సుప్రీంకోర్టులోనూ దాడి చేయడం అత్యంత హేయం.రాజ్యాంగం,న్యాయవ్యవస్థను కాపాడటానికి మేము నిరంతరం పోరాటం చేస్తాం అని రాగళ్ల ఉపేందర్ మాదిగ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకరరావు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ,ఎం ఎస్ పి మండల ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ,మున్సిపాలిటీ అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ మాదిగ,అలాగే రత్నం మాదిగ,బక్కని రవి మాదిగ,ఐత రమేష్ మాదిగ,కడిగల్ల ప్రవీణ్ మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం 11 అక్టోబర్ 2025




## మత విద్వేషంలో భాగమే సిజేఐ గవాయ్‌పై దాడి జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు

(ప్రజాగొంతుక ప్రతినిది మహేశ్వరం అక్టోబర్ 10:)దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సి.జె.ఐ. గవాయ్ పై అక్టోబర్ 6,2025న రాకేష్ కిశోర్ అనే వ్యక్తి చేసిన అవమానకరమైన దాడిని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు.ముస్లిం కమిటీ అధ్యక్షులు ఎం.డి.పాషామియా అన్నారు,మత విద్వేషంలో జరిగిన ఈ దుర్మార్గమైన,అప్రజాస్వామిక చర్యలను ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలి.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చట్టపరమైన చర్యలు తీసుకోవడం అవసరం.అక్టోబర్ 9న మేడ్చల్, కాప్ర, జవహర్ నగర్ పరిధిలోని చెన్నాపూర్-దేవేందర్ నగర్‌లో రాకేష్ కిశోర్ తన బూటును తీసి సిజేఐ గవాయ్ పై విసరిన ఘటనకు ముస్లిం కమిటీ సభ్యుడు మహ్మద్ శోహెల్ అధ్యక్షతన ఖండన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇప్టూనేత షేక్ షావలి,దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ పాల్గొన్నారు.వారు ఈ దాడిని దేశ అత్యున్నత రాజ్యాంగ,ప్రజాస్వామ్య విలువలపై జరిగిన ఘటనగా పేర్కొన్నారు.కమిటీ సభ్యులు తగిన చర్యలు తీసుకోవాలని,ఇలాంటి మూర్ఖుల పై కఠిన శిక్ష విధించాలని బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి టి.కాలేషా, సైయద్ మూబషీర్, ఏండి గౌస్, సలాఉద్దీన్, మోహిద్, జమాల్, అబ్జల్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు మరియు 5000 రూపాయల జరిమానా



జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ప్రజాగొంతుక ( హవేలీ ఘనపూర్ అక్టోబర్ 10) హవెలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శమ్నపూర్ గ్రామానికి చెందిన సంగపోల్లా మలయ్య (వయస్సు 50 సంవత్సరాలు) మూడు సంవత్సరాలు దుబాయ్‌లో పనిచేసి, సంవత్సరం క్రితం తిరిగి గ్రామానికి వచ్చి వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మలయ్య భార్య సంగపోల్లా లక్ష్మికి గ్రామానికి చెందిన జాల రాందాస్‌తో అక్రమ సంబంధం ఉండడంతో భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేవి. ఈ విషయం పై గ్రామ పెద్దలు పలుమార్లు పంచాయతీలు నిర్వహించి వారిని హెచ్చరించినా పరిస్థితి సద్దుమణగలేదు. 24.02.2020 రాత్రి సుమారు 12:00 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య మళ్లీ తగవు జరిగి, మలయ్య తమ్ముడు నర్సింలు వచ్చి సర్ది చెప్పి ఇంటికి వెళ్లిపోయాడు. తరువాత రోజు 25.02.2020 ఉదయం మలయ్య మృతదేహం ఇంట్లో కనిపించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.మలయ్య మృతి విషయంలో, నర్సింలు తన వదిన లక్ష్మి మరియు ఆమెకు అక్రమ సంబంధం ఉన్న జాల రాందాస్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయగా, హవెలి ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మెదక్ రూరల్ సీఐ పి. రాజశేఖర్ సమగ్ర విచారణ జరిపి, సాక్ష్యాధారాలను సేకరించి నిందితులపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మెదక్ రూరల్ సీఐ జర్జ్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. వెంకటేష్ గారు తన వాదనలను వినిపించారు. లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్ , సీడీఓలు రవీందర్ గౌడ్ మరియు యండి గౌస్ విచారణలో సహకరించారు. పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితులను దోషులుగా తేల్చి జీవిత ఖైదు మరియు రూ.5,000/- జరిమానా విధించారు.జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి న్యాయం జరిగేలా కృషి చేసిన హవెలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు ను మరియు కోర్టు సిబ్బందిని అభినందించారు.

## దూల్మిట్టలో వృద్ధిడి పై దాడి చేసిన కోతుల గుంపు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:10:: దూల్మిట్ట న్యూస్:: ఓ వృద్ధుడిపై కోతుల గుంపు దాడి చేసింది. ఈ దాడిలో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన దూల్మిట్ట మండల కేంద్రంలో చోటుచేసుకుంది.







వివరాల్లోకి వెళితే గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, తుపాలపురం మల్లయ్య వయసు (70) రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో ఆ వృద్ధుడిపై కోతుల గుంపు అకస్మాత్తుగా దాడి చేయడం జరిగిందని, ఆ సమయంలో అతను గట్టిగా అరవడంతో అది గమనించిన గ్రామస్తులు, కోతులను కర్రలతో కొట్టినప్పటికీ, విడవకుండా వృద్ధుడి పై ఏకధాటిగా దాడి చేశాయన్నారు, వారు పెద్దపెద్ద అరుపులతో అరుస్తూ కర్రలతో కొడుతుండటంతో, వారిపై కూడా దాడి చేయడానికి ప్రయత్నం చేశాయన్నారు. అంత జరిగినప్పటికీ వారు వెనుకడుగు వేయకుండా కోతులను అదిరించి బెదిరించి కొట్టడంతో బెదిరి పారిపోయాయి. అనంతరం ఆ వృద్ధుడికి అత్యధికంగా తీవ్రమైన గాయాలు అవ్వడం గమనించి, వారు వెంటనే సంగునూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. ఆ ఆసుపత్రి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం, అనంతరం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా దూల్మిట్ట గ్రామస్తులు మాట్లాడుతు, ఇలా రోడ్లపై గుంపులుగా తిరుగుతున్న కోతులు గ్రామస్తులపై, ఇళ్లపై దాడి చేయడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని, ఈ కోతుల బెదడతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రమాదకర పరిస్థితి నుండి తమను రక్షించాలని ప్రజలు అటవీ శాఖ అధికారులను కోరుతున్నారు.

## జల్ పల్లిలో మున్సిపల్ విభాగాల పనితీరుపై సమీక్ష




బి.వెంకట్రామ్, కమిషనర్, జల్ పల్లి మున్సిపాలిటీ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం తేదీ 10.10.2025, శుక్రవారం నాడు జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ జి. వెంకటనారాయణ అధ్యక్షతన జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ విభాగాల పనితీరుపై సమీక్షా సమావేశం జరిగింది.సమావేశంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, సానిటేషన్, అకౌంట్స్,పర్యావరణం,ఎం.ఈ.ఎం.పి. ఎం.ఐ మరియు టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరు పరిశీలించబడింది.ప్రతి విభాగం సమర్థవంతంగా పనిచేయాలని,నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సూచించారు.వన్నుల వసూళ్లు, రహదారుల మరమ్మతులు,శుభ్రత కార్యక్రమాలు, ఖర్చుల స్పష్టత,మొక్కల సంరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశానికి కమిషనర్ బి.వెంకట్రామ్,డిప్యూటీ ఈఈ ఇష్రత్ ఆయేషా తాన్వీర్,రెవెన్యూ ఆఫీసర్ జ్యోతి,మేనేజర్లు ఎస్.ఎం.అర్షద్ అహ్మద్,వినయ్ కుమార్,సానిటరీ ఇన్స్పెక్టర్ మొయిన్ బాబా,అకౌంటెంట్లు అబ్దుల్ హకీమ్,మహేష్, టీఎంసీ ఇన్‌చార్జ్ శివకుమార్,వార్డు అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు

## సాయికుమార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన ఆకుల ఇంద్రసేనారెడ్డి



చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కానుగు యాదమ్మ బాలరాజు చిన్న కుమారుడు కీర్తిశేషులు సాయికుమార్ ప్రథమ వర్ధంతిసందర్భంగా చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించి, శ్రద్ధాంజలి ఘటించిన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ %ఊ% బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరితో ఆత్మీయతంగా మెలిగే సాయికుమార్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు,గుండెబోయిన నరసింహ యాదవ్,రాచకొండ శ్రీధరాచారి, గుండబోయిన ఐలయ్య యాదవ్, గోపన బోయిన మహేష్ యాదవ్, మునుకుంట్ల యాదయ్య,పాశం రాజేష్,గుండెబోయిన రాజు,కానుగు కొండలు,దేశ ట్ల లింగస్వామి,గోపన బోయిన లింగస్వామి,ఆవుల మల్లేష్,గుండబోయిన మధు, రాచకొండ హరీష్,ఎర్ర అజయ్, తదితరులు పాల్గొన్నారు,

## హలో శ్రీనివాస్.. చలో కరీంనగర్



జగిత్యాల జిల్లా అక్టోబర్ 10 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా"శ్రీనివాస" అనే పేరుతో ఉన్న ప్రతి ఒక్కరూ ఒకే వేదికపై ఏకతా శక్తిని చాటుకునేందుకు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ 26, ఆదివారం రోజున కరీంనగరంలో జరగబోయే శ్రీనివాసుల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రపంచ రికార్డు నెలకొల్పే ప్రయత్నం జరుగుతోంది. ఈ మహాసభను "హలో శ్రీనివాస్.. చలో కరీంనగర్" పేరిట ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకుడు ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరు శ్రీనివాసులు ఒకే వేదికపై కలుసుకోవడం చారిత్రక ఘట్టం అవుతుంది. మన పేరుతో ఏర్పడిన ప్రపంచ స్థాయి గ్రూప్ 'హలో శ్రీనివాస్' అనేది విశిష్టమైన ఐక్యతకు ప్రతీక. ఈసారి జరిగే సమావేశం ద్వారా మన సామాజిక, సాంస్కృతిక ఐక్యతకు గ్లోబల్ గుర్తింపు దక్కించుకుందాం అని అన్నారు.శ్రీనివాస నామ మహిమను ప్రపంచానికి చాటిచెప్పే ఈ ప్రత్యేక కార్యక్రమంలో వేలాది మంది శ్రీనివాసులు పాల్గొననున్నారని నిర్వాహకులు ఊట్కూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలతో ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో విశేష గుర్తింపు సాధించిన శ్రీనివాస గ్రూప్ ఇప్పుడు ప్రపంచ రికార్డుతో కొత్త చరిత్ర రాయబోతోంది. కార్యక్రమంలో శ్రీనివాసుల ఏకతా శోభాయాత్ర, సామాజిక సేవా ప్రతిజ్ఞ, రక్తదాన శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మరియు "శ్రీనివాస నామ ధ్యేయం" అనే భావనను ప్రతిబింబించే వివిధ కార్యక్రమాలు ఉండనున్నాయి.వేలాదిగా పాల్గొనే శ్రీనివాస నామధేయుల సమూహాన్ని గుర్తించేందుకు ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్ నమోదుకు సంస్థ ప్రతినిధులతో మాట్లాడినట్లు నిర్వాహకులు తెలిపారు."మనమంతా కలిసినప్పుడు ఆధ్యాత్మిక శక్తి, సామాజిక సేవా ఉత్సాహం, మరియు మన తెలుగు సంస్కృతికి గౌరవం ఒకే వేదికపై ప్రతిఫలిస్తుంది. కరీంనగరంలో జరగబోయే ఈ కలయిక మన అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ చారిత్రక సమ్మేళనంలో ప్రతి శ్రీనివాసుడు తప్పకుండా పాల్గొని ప్రపంచానికి మన ఏకతను చూపిద్దాం అని నిర్వాహకుడు ఊట్కూరి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మహాసభకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వేలాదిగా తరలి రావడానికి పేర్లు ఇప్పటికే నమోదు చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి స్థానిక ప్రజలు, యువత, మరియు సామాజిక సేవా సంస్థలు కూడా ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు."హలో శ్రీనివాస్"అనే మన పేరు గర్వకారణం, మన ఐక్యతం ప్రపంచ రికార్డు!" స్ఫూర్తి నినాదంతో అక్టోబర్ 26 న కరీంనగర్ లో జరిగే కార్యక్రమానికి ప్రతి శ్రీనివాసుడు ఈ చారిత్రక రికార్డు సృష్టిలో భాగస్వామి అవ్వాలని నిర్వాహకులు ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## దెబ్బడగూడా గ్రామానికి స్మశానవాటిక కోసం హైకోర్టులో రిట్ పిటిషన్- రావిచెట్టి శ్రీనివాస్



(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:)రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం దెబ్బడగూడ గ్రామానికి స్మశానవాటిక కేటాయించాలని గ్రామవాసి రావిచెట్టి శ్రీనివాస్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.గ్రామంలో అంత్యక్రియల కోసం ప్రత్యేక స్థలం లేకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని ప్రజా ప్రయోజనార్థం స్మశానవాటిక తక్షణమే కేటాయించమని కోర్టును అభ్యర్థించారు



# గర్భిణీ స్త్రీలు ఆకుకూరలు కూరగాయలు తీసుకోవాలి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) కోయలగూడెం సెక్టార్ కొయ్యలగూడెం 1లో అంగన్వాడీ కేంద్రంలో పోషణా మాసం సందర్భంగా సిడిపిఓ సూపర్వైజర్ అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో గర్భిణీలకు బాలింతలకు తల్లులకు పోషణ పోషక విలువలు కలిగిన ఆకుకూరలు,కూరగాయలు చిరుధాన్యాలు మిల్లెట్స్ లో ఐరన్ ప్రోటీన్ ఉంటాయని సిడిపిఓ రమణ సూపర్వైజర్ సువర్ణ శ్రీదేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సులోచన మంగమ్మ సోనీ జంగమ్మ స్వప్న బి విజయలక్ష్మి వి విజయలక్ష్మి అలివేలు జ్యోతి హంస ధనమ్మ అనురాధ మమత అమృత అమృత పారిజాత ప్రమీల లక్ష్మీ నీరజ రజిత సంతోష మంజుల హంస మంజుల రాజేశ్వరి తల్లులు రమ్య అనూష పరిమళ లలిత తదితరులు పాల్గొన్నారు.







# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు...

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 10 ) మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవనీ పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు...శుక్రవారం సాయంత్రం పాపన్నపేట ప్రధాన చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ...వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్నారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏఎస్సై దేవీదాస్, కానిస్టేబుళ్లు శివకుమార్, వెంకటేష్, తదితరులున్నారు.



# పాపిరెడ్డి కాలనీలో పర్యటించిన మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 10 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి మనబస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా పాపిరెడ్డి కాలనీలో ప్రజల సమస్యలను మారబోయిన రవి యాదవ్ అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ త్రాగు నీరు కలుషితమౌతుందని, ప్రెజర్ తక్కువగా రావడంతో నీళ్లు సరిపోవడం లేదని అన్నారు. కాలనీలో డ్రైనేజీ పైపులు విరిగిపోయి, మురుగునీరు రోడ్డు మీద ప్రవహిస్తుందని తాము ఎన్నోసార్లు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వీధిదీపాలు వెలగడం లేదని, చెత్తను తరలించడం లేదని కాలనీ వాసులు రవి యాదవ్ కు తెలియ చేశారు. అనంతరం రవి యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూస్తున్నాని, సమస్యలపై సంబంధిత శాఖలతో, స్థానిక అధికారులతో కలిసి ఈ సమస్యలపై తక్షణ పరిష్కార చర్యలు తీసుకొంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, వెంకటరెడ్డి, నవీన్ గౌడ్, ఆర్.జమ్మయ్య, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, వడ్డె శ్రీనివాస్, రాంబాబు, రాజు గౌడ్, జంగయ్య, శంకర్, అనిల్ యాదవ్, మున్నా, రాజు గౌడ్, వెంకట్, కృష్ణ, అశోక్, నర్సింహా, ఇల్లు మల్లేష్, సునంద, అనిత, నాగమణి, గుంజ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడ్డ గ్రామ పంచాయతీ కార్యదర్శి



జగిత్యాల జిల్లా అక్టోబర్ 10 ప్రజా గొంతుక న్యూస్ గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ పై అవినీతి నిరోధక శాఖ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ అధికారులతో దాడులు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటున్నట్టు ఫిర్యాదు రావడంతో ఏసీబీ బృందం రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మధురానగర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం గ్రామ కార్యదర్శి నెల రోజుల నుంచి డబ్బులు కోసం రూ.10,000 డిమాండ్ చేశారు. కార్యదర్శి డిమాండ్ మేరకు బాధితుడు 10000 రూపాయలు ఇవ్వగా ఏసీబీ అధికారులు ప్రణాళికతో కార్యదర్శి లంచం స్వీకరిస్తున్న సమయంలో పట్టుకున్నారు.కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి అనిల్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం లంచం తీసుకున్న మొత్తం, సంబంధిత పత్రాలు, రికార్డులు స్వాధీనం చేసుకొని రిమాండ్కు పంపిస్తున్నట్లు తెలిపారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి,ఇతర గవర్నమెంట్ అధికారులు లంచం అడిగినట్లయితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేయాల్సిందిగా ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.



# పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి : కార్పొరేటర్ ఉప్పలపాటి

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 10 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు నుండి చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు వరకు నూతనంగా చేపట్టినటువంటి వరద నీటి కాలువ నిర్మాణం పనులను %హచీణ్యా% అధికారులు, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ వరద నీరు కాల్వ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టి పనులను పూర్తిచేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. మియాపూర్ డివిజన్ చందనగర్ డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు లబ్ధి చేకూరునని తెలిపారు, మియాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డిపిడి, ఈ ధీరజ్, స్థానిక నాయకులు సందీప్ రెడ్డి, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి డివిజన్ నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు...

అందజేసిన రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 10 (ప్రజాగొంతుక) : మసీద్ బండ, కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి డివిజన్ కు సంబంధించిన వివిధ మోర్చాలను అధ్యక్షులను, జనరల్ సెక్రెటరీ నియమిస్తూ డివిజన్ అధ్యక్షుడు కిషోర్ ముదిరాజ్, ఎల్లేష్, మాజీ అధ్యక్షుడు రాజు శెట్టి కురుమల ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేస్తూ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా ప్రజా సమస్యలపై పోరాడుతూ తమకు సంబంధించిన ప్రతి బూత్ లో దాదాపు 600 మందిని నేరుగా కలిసి వారికున్న సమస్యలను, ఇబ్బందులు తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేయాలనీ, వారిని భారతీయ జనతా పార్టీ వైపు చూసే విధంగా ఆకర్షించాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో శేరిలింగంపల్లి డివిజన్ లో కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. శేరిలింగంపల్లి డివిజన్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి, మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ మాధవి, నాగమణి, వరలక్ష్మి, డివిజన్ జిఎస్.సత్యవాణి, %దీజీవీ% ప్రెసిడెంట్ మహేష్, డివిజన్ ట్రెజరర్ ఆలకుంట అజయ్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, వికాస్, భార్గవ్ విజయ్, వికాస్, గౌతమ్ గౌడ్, %+ం%.అరవింద్ తదితరులని నియమించారు.

# అవగాహన లేని సీఎం? రిజర్వేషన్లపై హైకోర్టు స్టే- రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:)రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి తెలిపినట్లు,రిజర్వేషన్లలో 50 శాతం కంటే ఎక్కువ కాకుండా ఎన్నికలు నిర్వహించాల్సిందిగా ఉన్నప్పటికీ,సీఎం రేవంత్ రెడ్డి దీనిపై అవగాహన లేకుండా చెప్పడం వల్ల న్యాయస్థానాలు కర్రు కాల్చి వాత పెట్టడం జరుగుతోందని అన్నారు.అంతేకాక, గ్రామాల్లో పరిపాలన కుంటుబట్టి పోయినందున, ఇకనైనా స్థానిక సంస్థల ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూడడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగా ఉందని నరేందర్ రెడ్డి తెలిపారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట



జగిత్యాల జిల్లా అక్టోబర్ 10 ప్రజా గొంతుక ఈ జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమాన్ని శుక్రవారం గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా చిల్వకోడూరు విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ రాకేష్ రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ బోర్లకు నాసిరకం వైర్లను కాకుండా నాణ్యమైన వైర్లను వాడాలి కెపాసిటర్లను తప్పనిసరిగా అమర్చుకోవాలని రైతులు ఎలాంటి విద్యుత్ మరమ్మత్తులకైనా సొంతంగా ప్రయత్నించకుండా విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు 24 గంటలు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేసి విద్యుత్ సంబంధిత సేవలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మహేష్ లై ఇన్స్పెక్టర్ అఫ్ అబ్దుల్ లైన్మెన్ శ్రీధర్ అసిస్టెంట్ లైన్మెన్లు నరేష్ రమేష్ తిరుపతి రమేష్ రైతులు లింగారెడ్డి రామ్మోహన్ రెడ్డి రాజేశ్వరరావు లక్ష్మణరావు లచ్చన్న మునేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు

# శబరిమలకు అయ్యప్ప భక్తుల మహాపాదయాత్ర



రాము చారి, శ్రీనివాస్ ముదిరాజ్‌లకు బాలు ముదిరాజ్ శాలువా సత్కారంప్రజా గొంతుక షాద్‌నగర్, అక్టోబర్ 10:శంషాబాద్‌లోని కవ్వగూడకు చెందిన అయ్యప్ప భక్తులు రాము చారి, రొడ్డ శ్రీనివాస్ ముదిరాజ్‌లు మాల ధరించి శబరిమలకు మహాపాదయాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా యువ నాయకుడు బాలు ముదిరాజ్ వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, “శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి, భక్తి శ్రద్ధలతో స్వామిని దర్శించుకోవాలని కోరుకుంటున్నాం,” అని అన్నారు. యాత్రలో పాల్గొన్న భక్తులు “స్వామియే శరణం అయ్యప్ప” అంటూ నినదించారు.

# వల్లాల శ్రీజ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గాయత్రి పబ్లిక్ స్కూల్ యాజమాన్యం.




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 10 అక్టోబర్ 2025.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కు చెందిన వల్లాల శ్రీజ ( గాయత్రి స్కూల్ యాజమాన్యం - వల్లాల విష్ణు బాబు, రాధిక కుమార్తె ) కు, వారి పాఠశాల లో , గాయత్రి స్కూల్, సాదిరెడ్డిపల్లి గ్రామంలో గల స్కూలు పిల్లలతో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. విష్ణు బాబు , బి. అమర్ రాజ్ , ఎం. ప్రియాంక , సిహెచ్ మమత మరియు కృష్ణ, దేవేందర్ మరియు పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 11 అక్టోబర్ 2025

# బీసీ సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదు




బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 10)సూర్యాపేట:బీసీ సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లను వ్యతిరేకించిన రెడ్డి జాగృతి నాయకుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్ట పద్ధతి ప్రకారం బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపద్ధతిలో పోకుండా తప్పుడు మార్గంలో కుట్రపూరితంగా వెళ్లి హైకోర్టుకు పోవడానికి అవకాశం కల్పించి అదే రెడ్డి సామాజిక వర్గంతో కేసులు వేయించడం వలన గురువారం 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని బీసీ సంఘాలన్నీ కూడా ఒక నిర్ణయానికి వచ్చి బీసీలకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లిన వారిపై తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి రెండు ఏళ్లు గడిచినా కానీ బీసీ సంఘాలు అనేక ఉద్యమాలు చేసి ఒత్తిడి తీసుకవచ్చాయని తెలిపారు. చట్టబద్ధంగా రాజ్యాంగాన్ని మార్చి తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే విధంగా ప్రయత్నం చేయకుండా పార్లమెంటు సమావేశాల్లో తమ ఎంపీలను బీసీ రిజర్వేషన్ల బిల్లుపై మాట్లాడమనీ చెప్పకుండా అఖిలపక్ష కమిటీని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లకుండా జంతర్ మంతర్ లో ధర్నాలు చేసి అట్టి ధర్నాకు రాహుల్ గాంధీ గాని సోనియాగాంధీ గాని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, ప్రియాంక గాంధీ గాని పాల్గొనకుండా బీసీల చెవిలో పూలు పెట్టి నటన చేసి, కేంద్రం కోర్టులో బంతిని వేసి చేతులు దులుపుకొని తప్పుడు మార్గంలో వెళ్లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి పై శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టులో వేసిన రెడ్డి జాగృతి నాయకులపై నిరసనలు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ప్రజాస్వామ్య పద్ధతిలోనిరసన చేస్తున్న బీసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ముక్తకంఠంతో ఖండించాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ అరెస్టు అనంతరం మాట్లాడారు. పార్లమెంటులో రాజ్యాంగాన్ని సవరించి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీలంతా ఏకమై రెడ్డి కో హటావో -బీసీ రిజర్వేషన్ కో బచావో నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు భూపతి నారాయణ గౌడ్, దాసరి వెంకన్న యాదవ్, కోడి లింగయ్య యాదవ్, జక్కుల రామచందర్ యాదవ్, గంగాధర జానకి రాములు తదితరులు ఉన్నారు.




# సర్వాయి పాపన్న స్ఫూర్తి ఆదర్శనీయం: కేఎల్ఆర్

బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం.రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.మహేశ్వరం మండలం అమీర్ పేటలో ఓటచోరీ పై సంతకాల సేకరణలో భాగంగా తెలుగు చక్రవర్తి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని భూస్వాములు, జాగీర్దార్లను ఎదిరించిన యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు.తెలంగాణ పౌరుషాన్ని మొఘల్ సామ్రాజ్యానికి చూపి... గోల్కొండ కోటపై విజయపతాకం ఎగరేసిన సామ్రాట్ సర్దార్ జీ అన్నారు.ఆయన స్ఫూర్తితోనే బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి 42శాతం రిజర్వేషన్లు కల్పించారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.హైకోర్టు తీర్పు నేపథ్యంలో తాత్కాలికంగా ఎన్నికలు వాయిదా పడ్డా... పార్టీపరంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్లలో వెనక్కి తగ్గబోమని కిచ్చెన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు సీజేఐపై దాడి దళితుల గౌరవంపై
# దాడి తీవ్ర స్పందన అంబాల కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి అమానుషమని అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు అంబాల కుమార్ తెలిపారు. శుక్రవారం ఓదెల మండలంలో మాట్లాడుతూ ఆయన అన్నారు. రాజ్యాంగ విలువలను అవమానపరిచేలా సీజేఐ గవాయ్‌పై న్యాయవాది రాకేష్ కిషోర్ చేసిన దాడి దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి అని ఖండించారు. సనాతన ధర్మం పేరుతో మతోన్మాదం పెంచుకుంటున్న ఈ అడ్వకేట్ చర్య వెనుక ఆర్ఎస్సెస్, హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా ఉందన్నారు. జస్టిస్ గవాయ్‌పై దాడి చేయడం దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే కుట్రగా పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ముప్పు కలిగించే ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ, నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.





# శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు

చౌటుప్పల్ :( ప్రజా గొంతుక న్యూస్)చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామ పరిధిలోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో సంకటహర చతుర్థి పర్వదినం సందర్భంగా దేవాలయంలో గణపతి హెూమము స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాజాసింగ్ పై చర్యలు తీసుకోవాలని జమైతే
# ఉలేమా నేతలు డి.ఎస్.పి కి ఫిర్యాదు

నల్గొండ జిల్లా ప్రతినిధి మిర్యాలగూడ అక్టోబర్ 10 (ప్రజా గొంతుక న్యూస్) ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లెల్లాహు అలైహివసల్లంను అవమాన పర్చే, కించపర్చే అనుచిత వ్యాఖ్యలు చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజుకు జమైతే ఉలేమాయే హింద్ మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజసింగ్ వ్యాఖ్యల వల్ల ముస్లింల మనోభావాన్ని, మనస్సులను గాయపరచిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నో సార్లు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఫిర్యాదు చేయడం ఆయన జైలుకు పోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆయనపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కార్యక్రమంలో ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు మౌలానా మొహమ్మద్ మగ్దూమ్, నియోజకవర్గం అధ్యక్ష, సహాయ కార్యదర్శులు ముఫ్తి మొహమ్మద్ రియాజ్, మౌలానా మహమ్మద్ జావెద్, ముఫ్తి మొహమ్మద్ నజ్మొద్దీన్, ముఫ్తి మహమ్మద్ ఇస్హాక్ సలీం, రఫీయుద్దీన్, అష్రఫ్, ఉబైద్, మాజీ కౌన్సిలర్, ఇలియాస్ ఖాన్,ఎండి.మొయిజ్ మహమూద్ అలీ, అల్తాఫ్ మస్జీద్ కమిటీ బాధ్యులు ఎం.ఎ.మతిన్, మహబూబ్అలీ బాబ, అహ్మద్ చావుష్ పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల బాకీలు ఎప్పుడు చెల్లిస్తారు

ఆటో డ్రైవర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12,000 చొప్పున ఇస్తామని చెప్పి రెండేళ్లు కావస్తున్న ఇప్పటికీ ఒక రూపాయి కూడా చెల్లించలేదని ఆటో డ్రైవర్ ల అసోసియేషన్ యూనియన్ గౌరవం అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆటో డ్రైవర్ లకు రావలసిన 24, 000 రూపాయలు ఎప్పుడు చెల్లిస్తారని ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్నాల్ సంతోష్ బాబు చౌరస్తాలో సూర్యాపేట ఆటో డ్రైవర్ ల యూనియన్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆటో డ్రైవర్ లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అంతేకాకుండా గత బి ఆర్ ఎస్ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆటో డ్రైవర్లకు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా ఇచ్చేవారని గుర్తుచేశారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రమాద బీమాను రెన్యువల్ చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 93 మంది ఆటో డ్రైవర్లు మృతి చెందితే వారికి ఎలాంటి బీమా సౌకర్యం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. ఆటో డ్రైవర్లు కనీసం పిల్లల ఫీజులు కట్టుకోలేక కుటుంబాన్ని గడపలేక ఎంతోమంది ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. ఆత్మహత్యకు పాల్పడ్డ ఆటో డ్రైవర్ కుటుంబాలకు ఒక్కొ కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్ గ్రెసియా అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న హామీలను వెంటనే అమలు చేయాలని లేకపోతే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# 13న జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన

జగిత్యాల జిల్లా అక్టోబర్ 10 ప్రజా గొంతుక న్యూస్ భారత అత్యున్నత న్యాయ వ్యవస్థ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడియత్నాని ఖండిస్తూ పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాదిగ సంఘ భవన్ లో ఎమ్మార్పీస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల



గంగారాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడియత్నాని ఖండిస్తూ ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తున్నాం, దేశంలో న్యాయాన్ని కాపాడే ప్రధాన న్యాయమూర్తి పై ఈ రకమైన దాడులకు పాల్పడితే..సామాన్యుల పరిస్థితి ఏంటన్నారు ఇలాంటి దాడులు పునరావుతం కావద్దు అన్నారు దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ఆయన వెనుక ఉన్న వారిపై లోతైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13 న సోమవారం రోజున అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు 17 న అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టి. ప్రదర్శన అనంతరం తహశీల్దార్ లకు వినతి పత్రం సమర్పిస్తాం అలాగే ఈ నెల 22 న హైదరాబాద్. పెద్ద ఎత్తున భారీ నిరసన ర్యాలీ ప్రదర్శన ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకినపల్లి సతీష్,జిల్లా జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు,నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ కో ఇంచార్జి పోడేటి సునీల్, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి చిర్ర లక్ష్మణ్,కోల్లూరు సురేందర్ మల్యాల మండల ఇంచార్జి ముప్పరపు రామస్వామి, పెగడపల్లి మండల అధ్యక్షులు మొధంపల్లి అంజన్న,జగిత్యాల రూరల్ మండలం ఉపాధ్యక్షులు మరంపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు



## పవన్ విజయంతో గ్రామం గర్వపడుతోంది
# మాజీ సర్పంచ్ సరిత రవికుమార్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామానికి చెందిన పిట్టల సాగర్, పద్మ దంపతుల కుమారుడు పిట్టల పవన్ కుమార్ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్%-%2 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎంపీ ఓ హెూదాకు ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ పవన్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ గ్రామ యువతకు పవన్ కుమార్ స్ఫూర్తిదాయకుడని, కృషి, నిబద్ధత, పట్టుదలతో సాధించిన ఈ విజయంతో ఎల్లయ్యపల్లె గ్రామం పేరు వెలుగొందిందని అన్నారు. తల్లిదండ్రుల త్యాగం, గురువుల మార్గదర్శకత్వం, పవన్ కృషి ఫలితంగా ఈ విజయాన్ని సాధించాడని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, బంధుమిత్రులు పూలమాలలు వేసి పవన్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# నేడు రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్? బాబు ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 10) ప్రజలకు మరింత నాణ్యమైన, అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు సబ్?స్టేషన్ల?లో మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్ల మరమ్మతులు, ట్రాన్స్?ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్?, కరెంట్? తీగల మార్పులతో పాటు ట్రీ కటింగ్? తదితర పనులు చేపట్టనున్న దృష్ట్యా జిల్లా కేంద్రమైన మెదక్? పట్టణంతో పాటు మెదక్?, హవేళీ ఘనపూర్?, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో శనివారం, ఆదివారం (ఈనెల 11, 12వ తేదీల్లో) రెండు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్?బాబు, మెదక్? పట్టణ, హవేళీ ఘనపూర్? మండల ఏఈ నవీన్, మెదక్?, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల ఏఈలు రాజ్?కుమార్?, దినకర్?, నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఆయా మండలాల్లోని సబ్?స్టేషన్లలో మరమ్మతులు, ట్రాన్స్?ఫార్మర్ల మెయింటెనెన్స్?, ట్రీ కటింగ్?తో పాటు విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్లకు ఫెన్సింగ్?, కరెంట్? తీగలను మార్చాల్సిన అవసరం ఉన్నందున ఈ అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ మోహన్? బాబు, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో మెదక్? పట్టణ ప్రజలు, రైతులు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్? బాబు, ఏఈలు నవీన్, రాజ్?కుమార్?, దినకర్, నర్సింలు కోరారు.



# మీర్పేట్ బాలాపూర్ చౌరస్తా వద్ద ఓటు చోరీ వ్యతిరేకసంతకాలసేకరణ

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో టియుఎఫ్ఐడిసి చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఓటు చోరీకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.మాజీ జెడ్పి చైర్ పర్సన్ డా.తీగల అనితారెడ్డి మాట్లాడుతూ:- ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీకి అనుబంధ సంస్థగా పనిచేస్తోందని విమర్శించారు.రాహుల్ గాంధీకి చెందిన ఓటు చోరీ కేసులో అన్ని ఆధారాలు చూపించినప్పటికీ ఈసీ నుండి ఎలాంటి స్పందనలేదని తెలిపారు.కార్యక్రమంలో గాయత్రి నగర్ మాజీ కార్పొరేటర్ కవితబాల్ రెడ్డి,మీర్పేట్ మహిళ అధ్యక్షురాలు సుగుణ రెడ్డి,పద్మశ్రీ,అరుణ పద్మా రెడ్డి,సురేందర్,సంతోష్ కుమార్,పల్లె పాండు,రాజేందర్,సుధాకర్,వీరన్న,సురేష్,యాదిరెడ్డి,పైల శేఖర్ రెడ్డి,పరుశురాం,సోషల్ మీడియా బావోజు సిద్దేశ్వర చారి,సుభాష్ రెడ్డి మరియు ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

# పిడుగుపాటుకుపశువులకాపరిమృతి

వెంకటాపురం, అక్టోబర్ (10) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగుజిల్లా, వెంకటాపురం మండలం కొండాపురం గ్రామానికి చెందిన ముద్రం సమ్మయ్య (46) అనే పశువుల కాపరి పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. గురువారం మధ్యాహ్నం తన పశువులను గ్రామ పరిసరాల్లో మేస్తుండగా ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఈ సమయంలో పిడుగు సమ్మయ్యపై పడి ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. శరీరమంతా బొబ్బలు రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆయనను తొలుత చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం భద్రాచలం లోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం వేకువజామున మృతి చెందారు. ఈ ఘటనపై వెంకటాపురం ఎస్ఐ కే. తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ముద్రం సమ్మయ్య మృతి చెందటంతో కొండాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.





# అయ్యప్ప భక్తి చాటిన గొగురి కుటుంబం ఏడు లక్షల విగ్రహం విరాళం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పరిధిలోని కనగర్తి గ్రామానికి చెందిన గొగురి స్వప్న వెంకటేశ్వర యాదవ్ దంపతుల కుమారులు క్రాంతి, మణిదీప్ కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలతో విశేష సేవారాధనగా కాల్వశ్రీరాంపూర్ కేంద్రంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి మూల విరాట్ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని సుమారు ఏడు లక్షల రూపాయల వ్యయంతో అందజేయడం జరిగింది. ఈ విగ్రహాన్ని నవంబర్ 05వ తేదీన జరగబోయే విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి అందజేయనున్నారు.అయ్యప్ప భక్తుల మనసుకు దైవసాన్నిధ్యం కలిగించే ఈ విగ్రహం ఆలయానికి ఆధ్యాత్మిక కాంతిని చేకూరుస్తుందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. గొగురి కుటుంబం చూపిన ఈ ధార్మిక సేవా భావం ఇతర భక్తులకు స్ఫూర్తిదాయకమని స్థానికులు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఓదెల మండల అయ్యప్ప భక్త మండలి కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గొగురి స్వప్న%-%వెంకటేశ్వర యాదవ్ కుటుంబం చేసిన ఈ మహత్తర సేవకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిని మరియు వారి కుటుంబ సభ్యులను కాపాడాలని, వారి జీవితాలలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నిండాలని ఆకాంక్షించారు. భక్త సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు ధార్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదం చేస్తాయని కమిటీ పేర్కొంది.



# గంజాయి తాగుతూ అమ్మడానికి ప్రయత్నిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, మద్దూరు పోలీసులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:10:: మద్దూరు న్యూస్:: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలంలోని, ఉప్పరోనిగడ్డ గ్రామ శివారులో, ముగ్గురు వ్యక్తులు గంజాయి తాగుతు అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని సమాచారం అందుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ తమ సిబ్బందితో కలిసి వెళ్లి సంఘటన స్థలానికి చేరుకుని పండ్ల ప్రణయ్ కుమార్, మరియు గడ్డం ప్రవీన్, మహమ్మద్ సోహెల్, అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించి, నిందితుల వద్ద నుండి 123 గ్రాముల గంజాయిని, మరియు రెండు మొబైల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకుని, ఆ ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు, శుక్రవారం మద్దూరు పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చేర్యాల పట్టణ సీఐ శ్రీను తెలియజేశారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను మాట్లాడుతు, గ్రామాలలో మరియు హోటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు, లేదా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447, లకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలో అయిన గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు, మద్దూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివంపేట మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 10: మెదక్ జిల్లా. శివంపేట మండలంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఏడిఈ శ్రీనివాస్ తెలిపారు. చండీ, శభాష్ పల్లి,దంతాలపల్లి,33/11 కె.వి విద్యుత్ సబ్టేషన్లలోకె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ల్లో మరమత్తులు, పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేనున్నట్లు ఏడీఏ ప్రకటనలో తెలిపారు.


# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి జిల్లాకలెక్టర్‌కోయ శ్రీ హర్ష





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలో నిర్మాణం అవుతున్న మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,
మంచిర్యాల- వరంగల్ గ్రీన్ ఫీల్డ్ 4 వరుసల జాతీయ రహదారి నిర్మాణం సంబంధించి రామగిరి మండలం ఆదివారం పేట, బేగంపేట గ్రామాలలో సి.ఎన్.జి వరకు పూర్తి కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలంలోని రెండు గ్రామాలలో రోడ్డు నిర్మాణంలో భాగంగా మట్టి నిర్మాణ పని ప్రారంభమైందని, దీనిని సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయానికి విజయ దుర్గ అమ్మవారి ఆశీస్సులు



జగిత్యాల జిల్లా అక్టోబర్ 10 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం కేంద్రంలో అమ్మ వారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అంటున్న భక్తులు విజయదుర్గ అమ్మవారి భక్తులు కోరుకున్న కోరికలు తీరాయి అని భక్తులు నమ్మకంతో ప్రత్యేక పూజలు చేసారు అమ్మవారిని,చుట్టు పక్కల గ్రామాల నుండి భారీ సంఖ్యలో వచ్చి ఈ సంవత్సరం విజయ దుర్గ అమ్మవారిని దర్శించుకున్నారని శుక్రవారం విజయ దుర్గ సేవాసమితి గొల్లపెల్లి వారు ఓ ప్రకటన లో తెలిపారు. ఇకముందు కూడా గొల్లపెల్లి మండల ప్రజలకు అన్ని రంగాల్లో విజయం సాధించాలని విజయదుర్గ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని తెలిపారు



# బీసీ ద్రోహులుగా మిగిలిపోయిన బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డిప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 10) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో న్యాయస్థానాల నుండి ఎలాంటి స్పందన ఉన్నా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని కొప్పుల జోగంపల్లి పెద్ద కొడెపాక గోవిందపూర్, హుస్సేన్ పల్లి పత్తిపాక గ్రామాలలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో కేంద్రం ఓటు చోరికి పాల్పడుతుందని ప్రజల సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాస్త్రీయంగా కులగణన చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, శాసనసభలో బిల్లు పాస్ చేయించి గవర్నర్, రాష్ట్రపతికి పంపిస్తే బిజెపి అడ్డుకుందని ఆరోపించారు. అలాగే 2019 స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 50 శాతం మించకుండా కుదించిందని అన్నారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ కులగనన చేసి రిజర్వేషన్లు పెంచాల్సి ఉండగా ఎందుకు పెంచలేదో బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి, బీఆర్ఎస్ లు బీసీల వ్యతిరేక పార్టీలుగా మిగిలిపోయాయని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఓటు చోరీ చేస్తుందని, ఓటు చోరి ఆపాలంటూ రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటానికిమద్దతుగా ప్రజల వద్ద సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,మారేపల్లి రవీందర్, చిందం రవి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, డిటి రెడ్డి, సామల మధుసూదన్, నిమ్మల రమేష్, వైనాల కుమారస్వామి, హైదర్, కుమారస్వామి, వెంకట్ రాజిరెడ్డి ఏరుకొండ శంకర్ కొమ్ముల సదానందం, పైడి, బిక్షపతి, భద్రయ్య,నరేష్ రెడ్డి నాయకులుతదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం11అక్టోబర్2025



# 42 శాతం రిజర్వేషన్లు బీసీల హక్కు - మండికారి బాలాజీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పించిన తెలంగాణ సర్కారు దానిని అమలు చేయడంలో విఫలం చెందినదని రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా మాజీ కార్యదర్శి మండికారి బాలాజీ అన్నారు. నిన్న తెలంగాణ హైకోర్టులో బీసీల రిజర్వేషన్లు , స్థానిక ఎన్నికలపై స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. అనేక బీసీ కులాల నాయకులు బీసీ సంఘాల నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమంను ఉద్దేశించి బాలాజీ మాట్లాడారు. నిన్నటి కోర్టు తీర్పు దురదృష్టకరమని అన్నారు. మేమెంతో మాకంత అని ఎప్పటినుండో నినదిస్తున్న బీసీల ఆశలపై కోర్టు నీళ్లు చల్లిందని బాలాజీ అన్నారు. బీసీలకు న్యాయం జరగడానికి ఇంకెన్నేళ్ళు పడుతుందని బాలాజీ అన్నారు. స్వాతంత్ర్య%శీ% వచ్చి 75ఏండ్లయినా చట్టసభలలో కాలు మోపని కులాలు చాలా ఉన్నాయని బాలాజీ అన్నారు. పాలకులు ఎవరైనా బీసీల కోసం చిత్తశుద్ధితో పని చేయాలని ఇచ్చిన హామీలు నెరవేరడానికి కృషి చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. బీసీల హక్కులకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సాదే రాజు అన్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ బీసీలకు న్యాయం జరగదని బీసీ నాయకులు కాశన్న యాదవ్ , నరేష్ యాదవ్ , అనిల్ కుమార్ ,కేతేపల్లి వెంకటేష్ , ఆధార్ పార్టీ నాయకులు మట్టయ్య గౌడ్, గోలి శ్రీనివాసులు ,మరియు ఇతర బీసీ సంఘాల నాయకులు , యువకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని అనుమతులు ఉన్న ఫ్లాట్ పై ఉద్దేశ్యపూర్వక చర్యలు





కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజక వర్గందుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ జి.ఎల్.సి విల్లాస్ కమ్యూనిటీలో లో గల తన 150 గజాల స్థలంలో భవన నిర్మాణానికి దుండిగల్ మున్సిపాలిటీ నుండి జూన్ 23న అనుమతులు తీసుకోవడం జరిగిందని బిల్డర్ వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనకు తెలిపారు. దీంతో పాటు మరో రెండు భవన నిర్మాణాలకు తాను మున్సిపాలిటీ నుండి అనుమతులు తీసుకోవడం జరిగిందని తెలిపారు.అయితే నేను భవన నిర్మాణాన్ని ప్రారంభించగా కొందరు ప్రైవేటు వ్యక్తులు లో కత్వ చెరువు బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇందులో సర్వేనెంబర్ కూడా ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. దీంతో మున్సిపాలిటీ సిబ్బంది గత 3 రోజుల క్రితం సైట్ పరిశీలించి మాకు అనుకూలంగా అన్ని సరిగా ఉన్నాయి అని చెప్పి వెళ్లిపోయి తర్వాత మున్సిపల్ పట్టణ ప్రణాళిక జెసిపితో శు క్రవారం నాడు ఏలాంటి నోటీసులు అందజేయకుండా ఉదయం 8 గంటల సమయంలోనే పుట్టింగ్ దశలో ఉన్న నిర్మాణాలను మట్టితో జెసిబి తో పూడ్చి వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 8న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వే చేయడం జరిగిందని, అధికారులు ఈ నిర్మాణాలకు బఫర్ జోన్ పరిధిలో రాదని తేల్చి చెప్పడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు సిబ్బంది ఇవేవీ పట్టించుకోకుండా లో తన యొక్క నిర్మాణాలను జెసిబి తో పూడ్చడం ఏ మాత్రం సరికాదని అన్నారు.తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని ఒకవేళ మున్సిపాలిటీ అధికారులు ఏదైనా ఫిర్యాదులు ఉంటే తమకు ముందుగా నోటీసులు జారీ చేస్తే తామే మా యొక్క అక్రమ నిర్మాణాలను కూల్చివేసుకునే వాళ్ళమని పేర్కొన్నారు.



# జేఏసీ ఎదుగుదల భరించలేక పరువు నష్టం దాఖ.!



షాద్ నగర్.ప్రజా గొంతుకఫరూక్ నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామం మరోసారి రాజకీయ దుమారానికి కేంద్రబిందువైంది.జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ తోట్ల రాఘవేందర్ ముదిరాజ్ పై మాజీ వైస్ ఎంపీపీ పరువు నష్టం దావా నోటీసులు జారీ చేయడం ఉద్రిక్తతకు దారి తీసింది.ఈ చర్యను ఖండిస్తూ జేఏసీ నాయకులు గ్రామంలోనే మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.జేఏసీ ఎదుగుదలను భరించలేక ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.వారు మాట్లాడుతూ..కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి 200 గజాల స్థలాన్ని గ్రామ అభివృద్ధి కోసం దారదత్తం చేశాడు.గ్రామ గ్రూప్‌లో జరిగిన చర్చలో తోట్ల రాఘవేందర్ ముదిరాజ్ గత పాలకులు అభివృద్ధిని పక్కనబెట్టి స్వలాభం కోసం పని చేశారని వ్యాఖ్యానించగా, మాజీ వైస్ ఎంపీపీ దానికి ప్రతిగా పరువు నష్టం దావా వేసారని వెల్లడించారు.తొమ్మిది సంవత్సరాలుగా ఈ స్థలం సమస్యకు శాశ్వత పరిష్కారం రాలేదు.ఇప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలంతా ఐక్యమై ఆ స్థలాన్ని గ్రామా అభివృద్ధికి మానవత్వంతో మున్నాభాయ్ దార దత్తం చేశాడు. గతంలో ఆ భూమిని అప్పగిస్తానని మాటిచ్చారు. కానీ నెరవేర్చలేకపోయారు. మీ జోక్యం తో 15 మందిపై కేసులు నమోదయ్యాయి కోర్టు చుట్టూ 9 ఏళ్లు కాలయాపన చేశారని అలాంటి దుస్థితి తీసుకువచ్చి ఈనాడు తమపై పరువు నష్టం దావా కేసు వేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ఇప్పుడు మాట మార్చి తప్పుడు ఆరోపణలతో పరువు నష్టం దావాలు వేస్తున్నారు.ఇది మీ రాజకీయ పతనం ఆరంభం మాత్రమే.మీ అక్రమ బాగోతాలను ఒక్కొక్కటిగా వెలుగులోకి తీసుకువస్తామని వారు హెచ్చరించారు.డబ్బు మదంతో, కుల ఆధిపత్యంతో దమనకాండ నడపడం ఇక సాధ్యం కాదు.ఇక నుంచి జేఏసీ సమాజంలో మార్పు తెస్తుంది.ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం అని నాయకుడు నాగరాజు స్పష్టం చేశారు.మీరు పెట్టిన కేసుకు చట్టపరంగా దీటుగా సమాధానం ఇస్తాం, కానీ ప్రజల ముందు నిజాలు బయటపెడతామన్నారు.ఈ సమావేశంలో మండల జేఏసీ నాయకులు చెన్నయ్య, నాగరాజు, రాజు, శీను, కురుమ మల్లయ్య, రమేష్, ప్రవీణ్, రామస్వామి, చిన్న చిన్నయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిపై బీరు సీసాతో దాడి!



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 10/ కొత్తగూడెం :రుద్రంపూర్ క్లబ్ ఏరియాలో నివాసముండే బొమ్మకంటి మధుకర్ అనే యువకుడిపై స్థానికులే అకారణంగా దాడి చేసిన ఘటన కలకలం రేపింది. బహిరంగంగా మద్యం సేవించి తిరుగుతున్న వారిని ప్రశ్నించినందుకు ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది.క్లబ్ ఏరియాలో నివాసముండే కొంతమంది వ్యక్తులు బీరు సీసాలు చేతబట్టుకుని బహిరంగంగా తిరుగుతూ అల్లరి చేస్తున్నారు. ఇదే ప్రాంతానికి చెందిన మధుకర్ వారిని చూసి, “బీరు సీసాలు పట్టుకొని బహిరంగంగా ఎందుకిలా తిరుగుతున్నారు?” అని ప్రశ్నించాడు.దీంతో ఆగ్రహానికి గురైన ఆ వ్యక్తులు వెంటనే మధుకర్‌తో ఘర్షణకు దిగారు. మాటామాటా పెరిగి... వారిలో ఒక వ్యక్తి తన చేతిలో ఉన్న బీరు సీసాతో మధుకర్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో మధుకర్‌కు గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే స్పందించి మధుకర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, ఇతరులపై దాడి చేయడం వంటి అరాచక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత నివాసులు డిమాండ్ చేస్తున్నారు.

# గుంతల రోడ్డును పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి ......



మనోహరాబాద్ 10 అక్టోబర్(ప్రజా గొంతుక)మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామ ఊరో చెరువు నుండి పారిశ్రామిక వాడ ముప్పిరెడ్డిపల్లి నాలుగు రోడ్ల చౌరస్తా వరకు గుంతలమయంగా మారిన రోడ్డును శు క్రవారం నాడు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పరిశీలించారు.గత మూడు రోజుల క్రితం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మనోహరాబాద్ కు రాగా వారికి కాళ్ళకల్ గ్రామస్తులు ఈ రోడ్డును బాగు చేయించాలని వారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.అందుకు స్పందించిన వారు పరిస్థితిని ఫోన్ ద్వారా డీపీవోకు తెలిపి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.వారి ఆదేశానుసారం డీపీవో యాదయ్య,స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రియాంకలు ఇట్టి రోడ్డున పరిశీలించారు.ఈ రోడ్డు కొంత భాగం ఐలా కిందికి రావడంతో వారితో మాట్లాడతామని డీపీవో యాదయ్య తెలిపారు.వారు స్పందించకుంటే పంచాయతీ నిధులతో మరమ్మతులు చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరబోయిన నరేష్,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




# ఆత్మీయ వీడ్కోలు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం విజయ డెయిరీ బియంసియు బచ్చన్నపేట మేనేజర్ గా పనిచేసిన కె. హరికృష్ణ బదిలీ పై హైదరాబాద్ కి వెళ్తున్న సందర్భంగా.బచన్నపేట పాలక వర్గం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ గోపాల్ సింగ్ మాట్లాడుతూ నాణ్యమైన పాల సేకరణ తో పాటు పాల విక్రయాల పెంపు, సహకార సంఘాల బలోపేతం, కొత్త పాల సంఘాల సొసైటీ ఏర్పాటు,డిబిటీ ద్వారా పాల బిల్లుల చెల్లింపు, మైక్రో ఏటీఎం ల వాడకం పై పాడి రైతులు లకు అవగహన కల్పించారు. బియంసియు అధ్యక్షులు జోగా రెడ్డి మాట్లాడుతూ పాడి రైతుల శ్రేయస్సు కోసం పని చేసిన అధికారులకు ఎప్పుడూ తోడ్పాటును అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు డా, నరేష్ యాదవ్, లింగ రెడ్డి, పాల సంఘాల అధ్యక్షులు ఆంజనేయులు, సంపత్,సత్తయ్య, మల్లేశం, ఎల్లయ్య,. రవీందర్ రెడ్డి, రామ కృష్ణ, శ్రీహరి,శివ కుమార్. సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, ఆంజనేయులు, శ్రీనివాస్,పి టి సి ఓనర్స్, లక్ష్మణ్, బాలరాజు, కనకయ్య, భాస్కర్ రెడ్డి, అశోక్ , సాగర్ పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని బిజెపి మండల అధ్యక్షుడుబంగారు మహేష్ అన్నారు. తెలంగాణ ప్రజలను నట్టేట ముంచి మోసం చేస్తూ ప్రజలను ఆందోళన గురి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకం. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 9 ని పెండింగ్ లో ఉన్న ఎలక్షన్ కోడ్ అని ప్రజలను మభ్యపెట్టి ఆందోళన గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని అడుగుతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి భయంతో తెలంగాణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోజనరల్ సెక్రెటరీ మినలాపురం జలంధర్, భాస్కర్,కుమారు,నరేష్,తదితరులు పాల్గొన్నారు